RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్

సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-వరంగల్ రంగారెడ్డి | ఎడిటర్: బాదావత్ బాలాజి | సంపుటి :04 | సంచిక :25 | మంగళవారం 21 ఏప్రిల్ 2026 | పేజీలు -8 | వెల రూ 5-00

## సీఎం రేవంత్ ను కలిసిన నార్వే రాయబారి



**హైదరాబాద్:** భారత్లో నార్వే రాయబారి మే-ఎలిన్ స్టెనెర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ – నార్వే మధ్య పరస్పర సహకారానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , హైదరాబాద్ రీజియనల్ పాస్పోర్ట్ అధికారిణి (ఫ్రూ) స్నేహజ జొన్నలగడ్డ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రిపోర్టర్లు కావలెను

ఈ క్రింది పోస్టులకు అనుభవజ్ఞులు కావలెను

సబ్ ఎడిటర్లు - 02
బ్యూరో చీఫ్ (ఉమ్మడి వరంగల్ జిల్లా) - 01
స్టాఫ్ రిపోర్టర్లు - 06 (జనగాం, మానుకోట, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ)
అడ్వర్టైజ్మెంట్ మేనేజర్ - 01
యాడ్ ఆఫీసర్స్ - 02
సర్క్యులేషన్ ఆఫీసర్ - 01
అనుభవాన్ని బట్టి వేతనం ఇవ్వబడును.

ఇంకెందుకు ఆలస్యం...
9347332442, 8096677136 నంబర్కు వాట్సాప్లో మీ బయోడేటాను పంపండి.

## రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగానికి పూర్తి వ్యతిరేకం

- అన్ని మతాల మీద ఆధిపత్యం చెలాయిస్తున్నది కుల వ్యవస్థ మాత్రమే
- దళితులు ఏ మతంలో ఉన్న వారిపై జరుగుతున్న ఆకృత్యాలకు కులమే కారణం.
- 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దుచేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి
- దళిత క్రైస్తవులకు నమ్మకద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ.
- దళిత క్రైస్తవుల మీద దాడులను ఆపాలి.
- దళిత క్రైస్తవులు పోరాటానికి సిద్ధం కావాలి.
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ







**హనుమకొండ, ప్రతినిధి అక్షర సవాల్ :** 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు దళితుల మెడ మీద కత్తిలాగా వేలాడుతున్నాయని , ఈ ఉత్తర్వులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 , 15, 25 కు పూర్తి వ్యతిరేకమైనవని కనుక వెంటనే వాటిని రద్దు చేయాలని ఏమ్మార్పిస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. హన్మకొండ హంటర్ రోడ్ లోని అభిరామ్ గార్డెన్ లో దళిత క్రైస్తవులు రాజ్యాంగ హక్కులు సామాజిక హోదా అనే అంశం మీద మహాసభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు మాజీ కార్పొరేటర్ బోడ డిన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఈ దేశంలోకి క్రైస్తవం ఇస్లాం రాకముందు ఏ విధమైనటువంటి కులవ్యక్షత ఉన్నదో ఆ వివక్షత నేటికీ అనేక రూపాల్లో కొనసాగుతుందని అన్నారు. ఈ దేశ కుల వ్యవస్థ అన్ని మత విశ్వాసాలను ద్వితీయ స్థాయిలోకి నెట్టివేసిందని అన్నారు. అన్ని మతాలను మీద ఆధిపత్యం చెలాయిస్తున్నది కుల వ్యవస్థ మాత్రమే అని అన్నారు. కుల వ్యవస్థ రద్దుకానంత కాలం దాని ప్రభావం అన్ని మతాల మీద ఉంటుందని అన్నారు. అందులో

- మిగతా5లో

## తెలంగాణ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు...

### మే నెలలో పోలింగ్....

**హైదరాబాద్, ఏప్రిల్ 20:** తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నగారా మోగడానికి సమయం ఆసన్నమైంది. గత కొంతకాలంగా ప్రత్యేకాధికారుల పాలనలో ఉన్న మండల, జిల్లా పరిషత్లకు తిరిగి ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం వేగంగా అడుగులు వేస్తోంది. పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలోనే ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా తయారీకి ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేసింది. కొత్త ఓటర్ల చేరిక: 10.07.2025 నుండి 05.02.2026 వరకు కేంద్ర ఎన్నికల సంఘం నవీకరించిన జాబితా ఆధారంగా అదనపు ఓటర్లను గుర్తించనున్నారు. గడువు: ఓటర్ల డేటాలో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే ఈ నెల 23వ తేదీలోపు నివేదించాలని హైదరాబాద్, మేడ్చల్ మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. తుది జాబితా: ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు స్వీకరించిన తర్వాత తుది జాబితాను విడుదల చేసి, పోలింగ్ కేంద్రాలను ఖరారు చేస్తారు. అదనపు ఓటర్ల వివరాలను మండలాల వారీగా గుర్తించి, వాటిని సంబంధిత పంచాయతీ, పోలింగ్ కేంద్రాల వారీగా ఉన్న జాబితాలకు జత చేయాలి. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. వీటి ఆధారంగానే ఎంపీటీసీ, జడ్పీటీసీల పరిధిలోని గ్రామపంచాయతీలు, పోలింగ్ స్టేషన్ల వారీగా కొత్త జాబితాలు రూపొందిస్తారు.




ఈ లిస్టులను జిల్లా పంచాయతీ అధికారి కన్ఫామ్ చేసిన తర్వాత.. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ యూజర్ మాన్యువల్ సూచనల

- మిగతా5లో

## 25నే ముహూర్తం....

### బీఆర్ఎస్ టూ టీఆర్ఎస్...

**వరంగల్, ఏప్రిల్ 20:** భారతీయ రాష్ట్రీయ సమితి బీఆర్ఎస్ అన్నది 2022 లో ఏర్పాటు అయింది. ఆనాడు హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో దేశంలోని కీలక రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను కొందరిని పిలిచి మరీ కేసీఆర్ ఎంతో ఆర్భాటంగా బీఆర్ఎస్ పేరుని ప్రకటించారు. ఇక జాతీయ పార్టీ అయింది అని కూడా చెప్పేశారు. నాడు కేసీఆర్ సీఎం కాబట్టి కొంత మంది నాయకులు వచ్చి బీఆర్ఎస్ పేరు మార్పు కర్యక్రమంలో పాల్గొన్నారు. అయితే అది జరిగిన ఏణ్ణర్థం తేడాలో బీఆర్ఎస్ తెలంగాణాలో అధికారం కోల్పోయింది. బీఆర్ఎస్ ఓటమికి సవాలక్ష కారణాలు ఉంటే అందులో పేరు మార్పు కూడా కీలకం అని గులాబీ నేతలు భావిస్తున్నారుటీఆర్ఎస్ అంటేనే అధికారం : తెలంగాణా రాష్ట్ర సమితిలో లోకల్ ఫీల్ ఉంది. సెంటిమెంట్ ఉంది. ఒక విధంగా టీఆర్ఎస్ అని పేరుతో నడిచినన్నాళ్ళూ విజయాలే దక్కాయి. అది




ఉద్యమం అయినా రాజకీయం అయినా గులాబీ పార్టీ నెగ్గింది. కానీ బీఆర్ఎస్ గా ఎపుడైతే మార్చారో నాటి నుంచి వరస పరాజయాలు పట్టుకుని వేధిస్తున్నాయి. 2023 చివరిలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో అధికారం పోయింది. 2024 లో

- మిగతా5లో

## ఎంఎంటీఎస్ లలో మహిళలకు ఫ్రీ...

### ఏడాదికి 10 కోట్లు ఇస్తామంటున్న సర్కార్

**హైదరాబాద్, ఏప్రిల్ 20:** హైదరాబాద్ సిటీలో రోజురోజుకూ ట్రాఫిక్ ఊహించని రీతిలో పెరుగుతోంది. దాంతో హైదరాబాద్లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంఎంటీఎస్ రైళ్లలో అందరికీ ఉచిత ప్రయాణం కల్పించాలని సంచలన నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ సిటీలో నిరంతరం పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వాయు కాలుష్య సమస్యలకు శాశ్వత



పరిష్కారం చూపే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా నగర ప్రజలకు పర్యావరణహితమైన, చౌకైన ప్రజారవాణాను అందుబాటులోకి తెచ్చేందుకు ఎంఎంటీఎస్ రైళ్లలో అందరికీ ఉచిత ప్రయాణం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ విప్లవాత్మక నిర్ణయం వల్ల సామాన్యులపై రవాణా భారం తగ్గడమే కాకుండా, నగరంపై వ్యక్తిగత వాహనాల ఒత్తిడి కూడా తగ్గుతుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- మిగతా5లో

## గోదావరి జ లా లతో తెలంగాణను సస్యశ్యామలం చేస్తాం..

### కాలేశ్వరం అవినీతిపరులను వదిలేది లేదు.. సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షర సవాల్ :** గోదావరి జనాలతో తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని కాలేశ్వరం అవినీతిపరులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని సీ ఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం కాలేశ్వరం ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ గోదావరి జలాలతో ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు 1975లో జలగం వెంగళరావు మహారాష్ట్రతో ఒప్పందం చేసుకున్నారని గుర్తుచేశారు. 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి 38,063 కోట్ల రూపాయలతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మొదలుపెట్టి 11,700 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని తెలిపారు. ప్రాణహిత చేవెళ్లను కేసీఆర్ కాళేశ్వరంగా మార్చి అంచనాలను ఒక లక్షా 50 వేల కోట్ల రూపాయలకు పెంచారని, 2016లో మొదలుపెట్టిన మేడిగడ్డ 2023లో కుప్పకూలిందని



విమర్శించారు. 2023 నవంబర్ 1న జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ ఇచ్చిన నివేదికను కేసీఆర్ పట్టించుకోలేదని అన్నారు. న్యాయమూర్తి పి.సి. ఘోష్ కమిటీ నివేదిక ఇచ్చిందని, కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం పంపిందని తెలిపారు. కాళేశ్వరంతో లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేకపోయారని, ప్రాజెక్టును మరమ్మతు చేసి నీరు అందిస్తామని స్పష్టం చేశారు.



దోషులను వదిలేది లేదని, శ్రీపాద ఎల్లంపల్లి నీటితోనే రాష్ట్రంలో అత్యధిక పంట పండించారని గుర్తుచేశారు. కాళేశ్వరం విచారణపై కేంద్ర దర్యాప్తు సంస్థ మౌనంగా ఉందని, హరీశ్ ఢిల్లీ పర్యటన వెనుక ఉద్దేశం ఏమిటో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి జిల్లాలతో మొత్తం తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## ఈ ఎదవలు కేసీఆర్ చావాలంటే ఛస్తాడా..

### నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావను.. రేవంత్ రెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్

సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు తనపై చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పొద్దున లేస్తే కేసీఆర్ చావాలని అంటున్నారని.. నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావ.. ఏం అనుకుంటున్నావో అని మండిపడ్డారు. జగిత్యాలలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. ఈ ఎదవలు చావాలంటే కేసీఆర్ ఛస్తాడా అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో చేశామని తెలిపారు. చెరువులను



- మిగతా5లో

## సంపాదకీయం

# అదను చూసి దెబ్బకొట్టిన విపక్షాలు

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిపాదించిన 50 శాతం సీట్ల పెంపు బిల్లు వీగిపోయింది. అయితే ఈ సూత్రం ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ మేధోమథనానికి దారితీసింది. బిల్లు చారిత్రాత్మకం.. దేశంలో ఉన్న మహిళల కు లభిస్తున్న గౌరవం.. ఇకపై వారు మరింత సాధికారత సాధించవచ్చు. చట్టసభల్లో మరింత సమున్నతంగా కొనసాగవచ్చు.. భారత మహిళలు మరింత అభివృద్ధి చెందుతారని ఆశిస్తున్నాం.. ఇదీ మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టసభల్లోకి వచ్చే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ మహిళలను ఉద్దేశించి రాసిన లేఖ.ఈ బిల్లు చర్చకు వచ్చే ముందు పార్లమెంట్లో విస్తృత సమావేశం జరిగింది. అధికార పక్షం నుంచి మొదలు పెడితే ప్రతిపక్షం వరకు నాయకులు తమ తమ వాణి వినిపించారు.. దీంతో చట్టసభల్లో మహిళ బిల్లు నెగ్గుతుందని.. మహిళలకు రిజర్వేషన్ వర్తిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ చారిత్రాత్మకమైన బిల్లు వీగిపోయింది. విపక్షాల ఐక్యత ముందు నరేంద్ర మోడీ ప్రభుత్వం తలవంచింది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. విపక్షాల ఐక్యత ముందు తలవంచక తప్పలేదుఈ బిల్లు ఆమోదానికి మూడింట రెండు వంతుల మెజారిటీ కావాలి. ఆ మెజారిటీని కూడగట్టడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైంది. దశాబ్దాలపాటు నెరవేరని కలగా ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు సహకారం కాలేదు.. శుక్రవారం పార్లమెంట్లో ఉత్కంఠ భరితమైన వాతావరణం మధ్య.. ఈ బిల్లుపై ఓటింగ్ నిర్వహించారు. సభకు మొత్తం 528 మంది హాజరయ్యారు. అనుకూలంగా 298 మంది మాత్రమే ఓటు వేశారు. మిగతా 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి నోచుకోవాలంటే కనీసం 352 మంది సభ్యులు ఆమోదం తెలపాలి. మ్యాజిక్ ఫిగర్ పొందడానికి 54 ఓట్లు అవసరం. అయితే వారంతా వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. దీంతో బిల్లును తిరస్కరించామని స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సభను మరుసటి రోజుకు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించారు.మొదటినుంచి కూడా డీలిమిటేషన్ చేపట్టాలని నిబంధన పై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. మహిళా రిజర్వేషన్ అమలుకు ముందు దీనిని చేపట్టాలనే ప్రభుత్వ నిబంధన పై మండిపడుతున్నాయి.. “ఇప్పుడు మీరెందుకు రిజర్వేషన్ అమలు చేయడం లేదు? భవిష్యత్ కాలంలో నిర్వహించే డీలిమిటేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఇది మహిళలకు గర్వభంగాన్ని కలిగించే అంశమని” విపక్షాలు కేంద్రంపై మండిపడుతున్నాయి. అంతేకాదు కీలకమైన ఓటింగ్ సమయంలో విపక్షాలు మొత్తం ఏకతాటిపైకి వచ్చాయి. అంతేకాదు, మిత్రపక్షాలను కూడా కేంద్రం ఒప్పించలేకపోవడం నరేంద్ర మోడీ వైఫల్యానికి నిదర్శనం అని విశ్లేషకులు అంటున్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన తర్వాత.. కేంద్రం వెంటనే అప్రమత్తమైంది. మహిళా రిజర్వేషన్లతో సంబంధం ఉన్న డీ లిమిటేషన్ బిల్లు 2026, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్టాల సవరణ బిల్లులు మొత్తం వెనక్కి తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి ప్రకటించడం విశేషం. వాస్తవానికి బిల్లులను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం ఒకరకంగా బలహీనతను నిరూపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.విపక్షాలు ఎన్నడూ లేనంతగా ఐక్యతను ప్రదర్శిస్తున్నాయి. దీనిని పసిగట్టడంలో అధికార పక్షం విఫలమైంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లు అమలవుతాయా.. ఇంకా కొంతకాలం ఇలానే ఉంటుందా.. అనే సందిగ్ధం కొనసాగుతూనే ఉంది.కాకపోతే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు నోచుకోకపోవడంతో.. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా మహిళల ప్రభావం ఎన్నికల మీద పడుతుందని తెలుస్తోంది. అయితే మహిళా రిజర్వేషన్ బిల్లును ఇప్పటితోనే కేంద్రం నిలిపి వేస్తుందా.. ఎన్నికలకు ముందు కొత్త సొంతం ముందుకు వస్తుందా.. విపక్షాల ఒత్తిడికి తలవంచుతుందా.. డీలిమిటేషన్ నిబంధన తొలగించి.. తాజాగా కొత్త బిల్లు ప్రవేశపెడుతుందా.. ఈ ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం లభించాల్సి ఉంది.జనాభా ప్రాతిపదికన మాత్రమే పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం దారుణంగా పడిపోతుందన్న ఆందోళనలతో కేంద్రం ప్రతిపాదించిన ఈ ప్రోరాటా పద్ధతి ఏ మేరకు సమన్యాయం చేకూరుస్తుందనే దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. అమిత్ షా ప్రతిపాదించిన ఫార్ములాలోని ప్రధానాంశం ఏమిటంటే.. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలను కచ్చితంగా 50 శాతం మేర పెంచడం. దీనివల్ల రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న ప్రాతినిధ్య నిష్పత్తి ఏమాత్రం మారదు. ఉదాహరణకు, లోక్‌సభలో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంది. అన్ని రాష్ట్రాల్లోనూ సీట్లు 50 శాతం పెరిగినప్పుడు, మొత్తం సీట్ల సంఖ్య పెరిగినా దక్షిణాది రాష్ట్రాల వాటా అదే 24 శాతంగా కొనసాగుతుంది. తద్వారా జనాభా నియంత్రణ పాటించినందుకు ఏ రాష్ట్రమూ తన రాజకీయ బలాన్ని కోల్పోదని కేంద్రం భరోసా ఇస్తోంది.ఈ ప్రోరాటా పద్ధతి ఒక మధ్యేమార్గం . కేవలం 2021/2026 జనాభా లెక్కల ఆధారంగా సీట్లు కేటాయిస్తే, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరిగి, దక్షిణాది ప్రాబల్యం 18-20 శాతానికి పడిపోయే ప్రమాదం ఉంది. కానీ, ఈ 50 శాతం పెంపుదల సూత్రం వల్ల ఉత్తరప్రదేశ్ లేదా బీహార్ వంటి రాష్ట్రాలకు అదనపు ప్రయోజనం కలగదు, అలాగే కేరళ లేదా తమిళనాడు వంటి రాష్ట్రాలకు నష్టం వాటిల్లదు. అంటే, పార్లమెంటులో ఒక బిల్లును ఆమోదించుకోవడానికి అవసరమైన ఓట్ల శాతంలో దక్షిణాది రాష్ట్రాల బలం యథాతథంగా ఉంటుంది.అయితే, ఇక్కడ ఒక చిన్న మెలిక ఉందని కొందరు నిపుణులు విశ్లేషిస్తున్నారు. శాతం పరంగా వాటా మారకపోయినా, సంఖ్యాపరంగా ఉత్తరాది రాష్ట్రాల్లో పెరిగే సీట్లు ఎక్కువగా ఉంటాయి. . 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన ఆధారంగా కొత్త నియోజకవర్గాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కానుంది.ముందున్న రోజుల్లో డీలిమిటేషన్ అనేది కేవలం సాంకేతిక ప్రక్రియ మాత్రమే కాకుండా, ఫెడరల్ స్ఫూర్తికి సంబంధించిన అంశంగా మారనుంది. జనాభాను నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా సమాన ప్రాతినిధ్యం ఎలా కల్పిస్తారనేది ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందున్న పెద్ద సవాలు. ఈ ప్రక్రియపై రాజకీయ ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ భవిష్యత్తు మరియు రాష్ట్రాల హక్కుల మధ్య సమతుల్యతను కాపాడటమే ఈ పునర్విభజన అసలు లక్ష్యం కావాలని ప్రజలు కోరుకుంటున్నారుఅయితే, ఈ ప్రక్రియను రాజ్యాంగబద్ధంగా ఎలా అమలు చేస్తారు? ఆర్టికల్ 82ను ఎలా సవరిస్తారు? అనే సాంకేతిక అంశాలపై ప్రభుత్వం ఇచ్చే వివరణపైనే ఈ ఫార్ములా విజయం ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతానికి మాత్రం, ప్రోరాటా పద్ధతి దక్షిణాది ప్రయోజనాలకు ఒక రక్షణ కవచంగా కనిపిస్తోంది.

## వనదేవతల ఆలయ అభివృద్ధి పనుల్లో

# వేగం పెంచాలి..

**మహాద్భుతంగా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దా...**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**




**ములుగు ప్రతినిధి, అక్షర సవాల్ :**మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల పునర్నిర్మాణ అభివృద్ధి చివరి దశ పనులలో వేగం పెంచి, వనదేవతల ఆలయ ప్రాంగణాన్ని భక్తుల కోసం మహాద్భుతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఆదివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, అశ్వాపురం శాసనసభ్యులు జారే ఆదినారాయణ లతో కలిసి దర్శించుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు మేడారం చేరుకొని, సమ్మక్క-సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మేడారం హరిత హోటల్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణలి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చివరి దశలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని గూర్చి మంత్రులకు, ఎమ్మెల్యేలకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో, గుత్తేదారులతో చివరి దశ అభివృద్ధి పనులపై పలు అంశాలను చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆలయ ప్రాంగణంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం మంజూరైన అన్ని ప్రధాన ఆర్చీల పనులను వేగంగా పూర్తి చేయాలని, సారలమ్మ పూజారుల కోరిక మేరకు క్యూలైన్ పక్కనే ప్రత్యేకంగా సారలమ్మ ప్రధానఆర్చీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని పేర్కొన్నారు.గుడికి సంబంధించిన రాతి నిర్మాణాలలో ఎక్కడా చిన్న ఖాళీలు కూడా లేకుండా అత్యంత పటిష్టంగా ఉండేలా చూడాలని, గద్దెల ప్రాంగణంలో ఎత్తు పల్లాలు లేకుండా ఫ్లోరింగ్ సరిచేయాలని, గద్దెల రైలింగ్, ఆలయ డ్రైనేజీలలో ఎక్కడ చుక్క నీరు నిలవకుండా చూడాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రధాన రహదారి డ్రైనేజీకి లింక్ చేసే పనులను వెంటనే ప్రారంభించాలన్నారు.ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రధాన రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తూ మొక్కలను నాటాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.వనదేవతల ప్రాంగణంలో భక్తులకు మెరుగైన సేవలందించేందుకు, నిర్వహణ కోసం మొత్తం అవసరమైన సిబ్బంది ప్రతిపాదనలను సిద్ధం చేయాలని తెలిపారు.అభివృద్ధి పనులలో ఫేజ్-2లో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి మల్లూరు దేవాలయాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులలో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేసి, వచ్చే భక్తులకు అన్ని సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు లోటుపాట్లు కలగకుండా ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించే విధంగా ఆలయ ప్రాంగణం ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి...... మీడియాతో మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణంలో మిగిలిన చివరి దశ పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు.స్థానిక పూజారి కుటుంబానికి చెందిన బాలుడికి దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం చాలా బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. ఈ సంఘటనపై వెంటనే స్థానిక మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని బాలుడికి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని, దానికి సంబంధించిన ప్రతి రూపాయి ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరించిందని స్పష్టం చేశారు.భవిష్యత్తులో బాలుడికి, బాలుడి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని, కాలుకు సంబంధించి మెరుగైన టెక్నాలజీ ద్వారా కృత్రిమ కాలును ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారని తెలిపారు.అనంతరం మండలం లోని నార్లపూర్ గ్రామంలో ఆవుల లక్ష్మి - రాజు దంపతులకు చెందిన ఇందిరమ్మ గృహం ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,తో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఏఎస్పీ మనన్ భట్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఏ పి ఓ వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, మేడారం సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులను నమ్మక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీయే...

**దళిత క్రైస్తవులకు అండగా ఎమ్మార్పీఎస్...**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**




**హనమకొండ ప్రతి నిధి, అక్షర సవాల్ :**దళిత క్రైస్తవులను మొదటి నుండి కాంగ్రెస్ పార్టీని బలంగా నమ్మారని, అలాంటి కాంగ్రెస్ దళిత క్రైస్తవులను నమ్మకద్రోహం చేసిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. సోమవారంహంటర్ రోడ్ అభిరామ్ గార్డెన్ లొ దళిత క్రైస్తవుల రాజ్యాంగ కుల సామాజిక హోదా అనే అంశంపై మాజీ కార్పొరేటర్ బోడ డిన్న అధ్యక్షతన సభ జరిగింది. కృష్ణ మాదిగ మాట్లాడుతూ 1950 సంవత్సరంలో రాష్ట్రపతి ఉత్తర్వులు రావడానికి దళిత క్రైస్తవులు ఎస్సీ హోదా కోల్పోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. దళిత క్రైస్తవులను నమ్మించి వారి ఓట్లు దండుకొని దారుణంగా మోస చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. 1947 నుంచి 1977 సంవత్సరం వరకు మూడు శతాబ్దాలు ఏకచత్రాధిపత్యంలో అధికారలము ఉన్న కాంగ్రెస్ దళిత క్రైస్తవులకు న్యాయం చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగానే రాష్ట్రపతి ఉత్తర్వలను రద్దు చేయలేదని విమర్శించారు. సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదు అని తీర్పు చెబితే... అన్ని రాజకీయ పార్టీలు మౌనం వహించాయని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎవరు నోరు విప్పలేద ని మండిపడ్డారు. అలాంటి సమయంలో ఆందోళన, నిరాశ, నిస్పృహలో ఉన్న దళిత క్రైస్తవులకు మనోధైర్యం అందించి అండగా నిలబడేది కేవలం ఎమ్మార్పీఎస్ ముందుకు వచ్చిందని తెలిపారు. దళితులు ఏ మతంలోకి మారిన వారు దళితులు గానే ఉంటారని, అన్ని మతాల్లో ఉన్న దళితులకు గౌరవం, గుర్తింపు, హ క్కులు దక్కాలన్నదే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులు రాజ్యాంగ హక్కులు పొందడానికి పోరాటమే మార్గంగా ఎంచుకోవాలని సూచించారు. గతంలో సిక్కులు పోరాటం చేసి సాధించుకున్నట్లుగా దళిత క్రైస్తవులు పోరాటం చేసి ఎస్సిహోదాను సాధించుకోవాలని కోరారు. అంబేద్కర్ స్ఫూర్తితో లక్ష్యం వైపు ప్రయాణం చేద్దామని కోరారు. న్యాయం, ధర్మం దళిత క్రైస్తవుల పక్షాన ఉందిని తెలిపారు. దళిత క్రైస్తవులు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో దళిత పాస్టర్ల మీద జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ సంఘాల నాయకులు పాల్సన్ రాజు, జాన్ బోస్కో, ఫాస్టర్ అశోక్ పాల్, పాస్టర్ ఐజాక్, ఫాస్టర్ కురియన్, డాక్టర్ పుల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మే 11 నుండి జన గణన

**దేశంలో అతి పెద్ద ప్రజల భాగస్వామ్య కార్యక్రమం...**

**జనాభా గణన 2027...**

**స్వీయం గా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలి...**

**అదనపు కమిషనర్ చంద్రశేఖర్..**



**వరంగల్ ,ఏప్రిల్ 20 అక్షర సవాల్ :**దేశంలో అతి పెద్ద ప్రజల భాగస్వామ్య కార్యక్రమం జనాభా గణన 2027 అని బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయం లో సోమవారం జనాభా గణన లో భాగం గా ఆన్ లైన్ లో తమ వివరాలు నమోదు చేయడానికి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో అదనపు కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జనాభా గణన లో భాగం గా తెలంగాణ రాష్ట్రం లో మే 11 నుండి జూన్ 9 వరకు తొలి దశ ప్రారంభించబడుతుందని ఇందులో భాగం గా ప్రతి ఇంటి సమాచారం నమోదు చేయబడుతుందని ఇందు లో భాగం గా ఇంటి పరిస్థితి, సౌకర్యాలు మరియు ప్రాథమిక సమాచారం సేకరించడం జరుగుతుందని కార్పొరేషన్ కు చెందిన అధికారులు సిబ్బంది ఏప్రిల్ 26 నుండి మే 10 లోగా తప్పకుండా స్వీయ గణన చేసుకోవాల్సి ఉంటుందని ఇందుకోసం ఆన్లైన్ పోర్టలు (ఒవ.ఎవఅంబం.స్త్రశీజ.ఐఅ) సందర్శించ ఎస్ ఈ ఐడి పొందాలని, ఎన్యూమరేటర్ మీ ఇంటికి వచ్చినప్పుడు, ఎన్యూమరేటర్ తో ఎస్ ఈ ఐడి ని పంచుకోవాలని సమాచారం పూర్తిగా సురక్షితం గా ఉంటుందని ,జనాభా లెక్కల చట్టం, 1948 ప్రకారం మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, జనాభా గణన రెండవ దశ ఫిబ్రవరి 2027లోనిర్వహించబడుతుందని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఏం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి సూపరింటెండెంట్ రావుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ సంబరం...

**చిన్నారుల్లో స్కూల్ రెడీనెస్ జోష్!**

**ఆత్మకూరు, ఏప్రిల్ 20 అక్షర సవాల్:** అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల కిలకిలరావాలతో కళకళలాడుతున్నాయి. 'పోషణ పక్వాడ' కార్యక్రమం భాగంగా నిర్వహిస్తున్న స్కూల్ రెడీనెస్, గ్రాడ్యుయేషన్ వేడుకలు ఉత్సాహంగా కొనసాగుతూ పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ప్రీస్కూల్ దశ నుంచే పిల్లలను పాఠశాల విద్యకు సిద్ధం చేయాలన్న లక్ష్యంతో అధికారులు ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ నేర్చుకున్న నైపుణ్యాలను తల్లిదండ్రుల ముందుంచి ఆకట్టుకుంటున్నారు. తెలుగు, ఇంగ్లీష్ అక్షరాల గుర్తింపు, అంకెల లెక్కింపు, పాటలు, కథల ద్వారా ప్రతిభను చాటుతూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. స్వీయ పరిచయం, పరిశుభ్రత అలవాట్లు వంటి ప్రాథమిక జీవన నైపుణ్యాలను ప్రదర్శిస్తూ "పాఠశాలకు సిద్ధం" అని చిన్నారులు స్పష్టమైన సంకేతం ఇస్తున్నారు. ఈ ప్రదర్శనలు తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి.



పాఠశాలకు అడుగుపెట్టబోయే చిన్నారుల కోసం నిర్వహిస్తున్న గ్రాడ్యుయేషన్ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సర్టిఫికెట్లు, ప్రోత్సాహక బహుమతులు అందజేస్తూ పిల్లల్లో ఆనందాన్ని రెట్టింపు చేస్తున్నారు. వేడుకలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని, తల్లిదండ్రుల్లో గర్వాన్ని నింపుతున్నాయి. కార్యక్రమంలో తల్లిదండ్రుల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇస్తూ, పిల్లల అభివృద్ధిలో వారి పాత్రను వివరించడంతో పాటు ఇంటి వద్ద పాటించాల్సిన పద్ధతులపై సూచనలు అందిస్తున్నారు. పిల్లల పురోగతిపై స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నారు. సమీప పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. అంగన్‌వాడీ కేంద్రాలను అలంకరించి పండగ వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని అధికారులు సూచించారు. ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ, "పోషణ పక్వాడ కేవలం కార్యక్రమం మాత్రమే కాదు... చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్వేత అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో కేజీబీవీ విద్యార్థినుల ఘన విజయం

**జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో నల్లబెల్లి బాలికల హవా**

**ప్రథమ, ద్వితీయ బహుమతులు కైవసం**



**నల్లబెల్లి, ఏప్రిల్ 20 అక్షర సవాల్:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో నల్లబెల్లి కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల (కేజీబీవీ) విద్యార్థినులు ప్రతిభతో మెరిశారు. ప్రథమ, ద్వితీయ బహుమతులను ఇద్దరూ కైవసం చేసుకుని పాఠశాల ఖ్యాతిని జిల్లాస్థాయిలో నిలబెట్టారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. అంబేద్కర్ జీవిత చరిత్రపై నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 86 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తీవ్ర పోటీ మధ్య కేజీబీవీ విద్యార్థిని పి. హర్షిత ప్రథమ స్థానం సాధించగా, అదే పాఠశాలకు చెందిన మరో విద్యార్థిని ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. విజేతలను వేదిక జిల్లా కార్యదర్శి, సభాధ్యక్షుడు బట్టు సాంబయ్య మెమొంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథి దళితరత్న అవార్డు గ్రహీత పరికరత్నం మాట్లాడుతూ--- కార్పొరేట్ యుగంలో విద్యార్థులు కేవలం ఉన్నత చదువులు, ఉద్యోగాలకే పరిమితం కాకుండా, ఆర్జించిన జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించాలన్నారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను జీవితానికి మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి. శ్రీకాంత్, డి. సంతోష్, గంగిశెట్టి శ్రీనివాస్, చిరంజీవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. కేజీబీవీ విద్యార్థినుల విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రమాదాల మలుపు నుంచి భద్రతా మార్గం...

## హసన్‌పర్తిలో రూ.1.5 కోట్ల భారీ ప్రాజెక్ట్ జోరు!

**హసన్‌పర్తి, ఏప్రిల్ 20 అక్షర సవాల్:** వరంగల్ నగరంలోని హసన్‌పర్తి 66వ డివిజన్‌లో ప్రమాదాలకు కేరాఫ్‌గా పేరుగాంచిన పెద్ద చెరువు మలుపు ఇక భద్రతా మార్గంగా రూపాంతరం చెందుతోంది. విద్యార్థులు, స్థానికుల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో చేపట్టిన రోడ్డు వెడల్పు, ఆధునిక సెంట్రల్ లైటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సుమారు రూ.1.50 కోట్ల వ్యయంతో అమలు చేస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రాంత అభివృద్ధికి కీలక మలుపుగా మారనుంది. ఇటీవల ఈ పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి కలిసి అధికారులతో పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ప్రతి దశను నిశితంగా పరిశీలిస్తూ పనులు నాణ్యతగా, వేగంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ---గత రెండేళ్లుగా పెద్ద చెరువు మలుపు వద్ద వరుస ప్రమాదాలు చోటుచేసుకుని విద్యార్థులు సహా పలువురు ప్రాణాలు కోల్పోయిన విషాదాన్ని గుర్తుచేశారు. "ఇకపై ఒక్క ప్రాణం కూడా రోడ్డు ప్రమాదాల్లో కోల్పోకూడదు" అన్న లక్ష్యంతో అత్యవసరంగా ఈ పనులు చేపట్టామని స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో స్పష్టమైన దృశ్యమానత కోసం ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ వల్ల ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని, ప్రయాణం మరింత సురక్షితంగా మారుతుందని తెలిపారు. అదేవిధంగా హసన్‌పర్తిలో సమగ్ర అభివృద్ధి దిశగా రోడ్లు, లైటింగ్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. దశలవారీగా ప్రతి ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టి 66వ డివిజన్ రూపురేఖలను పూర్తిగా మార్చేస్తామని వెల్లడించారు. "ప్రజా పాలన -- ప్రగతి పథం" లక్ష్యంతో ప్రతి డివిజన్‌కు సమాన అభివృద్ధి అందిస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు వెడల్పు, లైటింగ్ పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాల బెడద నుంచి విముక్తి కలుగుతుందన్న ఆశతో ప్రజలు ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్



సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, నాయకులు వీసం సురేందర్ రెడ్డి, హసన్ పర్తి మాజీ గ్రామ సర్పంచ్ పుల్ల రవీందర్, గరిగే రాజు, నర్సింహులు,విజయ్, గొర్రె కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి కొత్త నిలయం...

## కన్నరావుపేటలో సంఘ భవనానికి శుభారంభం!

**నల్లబెల్లి, ఏప్రిల్ 20 । అక్షర సవాల్:** మహిళా సాధికారతకు మరో బలమైన అడుగు పడింది. నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామంలో మహిళా సంఘ నూతన భవన నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ---ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు తోడ్పాటు అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటేశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా సాగుతుండగా, రైతుల మక్కల కొనుగోలు కూడా సజావుగా జరుగుతోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ



సభ్యులు మునీందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేముల సంపత్ రెడ్డి, బత్తిని మహేష్, సర్పంచ్ మూర్తి, నాయకులు మనోహర్, పోగుల కుమారస్వామి, అఖిల్, సురేష్, సహదేవ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. మహిళా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీతంపేటలో 'ఇందిరమ్మ ఇల్లు' ప్రారంభం...

**పేద కుటుంబానికి సొంతింటి ఆనందం!**

**హసన్‌పర్తి, ఏప్రిల్ 20 । అక్షర సవాల్:** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సీతంపేట గ్రామంలో పేద కుటుంబానికి సొంతింటి కల సాకారమైంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారు గోపరాజు సుగుణమ్మ రూ.5 లక్షల ప్రభుత్వ సహాయంతో నిర్మించుకున్న నూతన గృహాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడియం కావ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరై రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు. గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా మార్చారు. ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లబ్ధిదారు కుటుంబానికి బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలతో పేద కుటుంబాల జీవితాల్లో మార్పు తీసుకురావడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికను సమర్థంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాల లబ్ధి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత గృహం కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని వివరించారు.



నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అర్హులను గుర్తించి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. పేద కుటుంబానికి సొంత ఇంటి సంతోషాన్ని అందించిన ప్రభుత్వం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తగేళ్లపల్లి తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందరెడ్డి, నాయకులు ఎర్రుకొండ శ్రీనివాస్, గొర్రె కిరణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ వైపు సామాజిక సంఘాల నేతల మొగ్గు

**వందేళ్ల పోరాట చరిత్రే ఆకర్షణ**

**కండువా కప్పి స్వాగతించిన కుమారస్వామి**

**నల్లబెల్లి, ఏప్రిల్ 20 అక్షర సవాల్:** నల్లబెల్లి మండలంలోని పలు సామాజిక, ప్రజాసంఘాల నాయకులు సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. సీపీఐ మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు బట్టు సాంబయ్య, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేల్, తెలంగాణ ఉద్యమకారులు మామిండ్ల పెద్ద అయిలయ్య, కన్కం సాల్మన్, కన్కం కోర్నేలు సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామిని కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన సీపీఐ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం వరకు పేదల పక్షాన నిలిచిందని అన్నారు. మహారాష్ట్ర వర్లీ ఆదివాసుల పోరాటం, బెంగాల్ తేభాగా, కేరళ పున్నప్రా--వాయిలార్ ఉద్యమాలతో పాటు నిజాం--భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. 'దున్నే వానికి భూమి' నినాదం, సంపూర్ణ స్వరాజ్యం పిలుపుతో ప్రజా ఉద్యమాలను ముందుకు నడిపిన పార్టీగా సీపీఐ నేటికీ పేదల కోసం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇతర పార్టీలు ఓట్ల కోసం ఉచితాలు, తాయిలాలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు.



సీపీఐలో చేరిన బట్టు సాంబయ్య, పరికి కోర్నేల్ మాట్లాడుతూ ధన రాజకీయాలు, కార్పొరేట్ అనుబంధ రాజకీయాలపై అసంతృప్తితోనే పార్టీ మారినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న రాజకీయ ధోరణులు అసహ్యంగా మారాయని అన్నారు. డబ్బు, మద్యం ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే రాజకీయాలు సమాజానికి ప్రమాదకరమని విమర్శించారు. నిజమైన ప్రజా సేవ కోసం సీపీఐలో చేరడం గర్వకారణమని పేర్కొన్న వారు, ఇకపై పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువత హక్కుల కోసం చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు.

# మెదక్ మాస్టర్స్ ఘన ప్రదర్శన

## 15.1 ఓవర్లలోనే ఆరోస్‌ను మట్టికరిపించిన ఆల్‌రౌండ్ షో



**హనుమకొండ, ఏప్రిల్ 20 అక్షర సవాల్:** తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఏ జయచందర్ ఆల్ స్టార్ సూపర్ లీగ్ టీ20 2026లో మెదక్ మాస్టర్స్ సమగ్ర ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. హనుమకొండ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన పోరులో ఆదిలాబాద్ ఆరోస్‌ను ఏకపక్షంగా ఓడించి ఘన విజయాన్ని అందుకుంది. మ్యాచ్ ప్రారంభానికి టీసీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి హాజరై క్రీడను ప్రారంభించారు. టాస్ గెలిచిన మెదక్ మాస్టర్స్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆదిలాబాద్ ఆరోస్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 98 పరుగులు మాత్రమే చేయగలిగింది. మెదక్ బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేసి ప్రత్యర్థి బ్యాటింగ్‌ను కట్టడి చేశారు. స్వల్ప లక్ష్య ఛేదనలో మెదక్ మాస్టర్స్ ప్రారంభం నుంచే దూకుడుగా ఆడింది. కేవలం 15.1 ఓవర్లలోనే 1 వికెట్ నష్టానికి 100 పరుగులు చేసి సునాయాస విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ సమతుల్య ప్రదర్శన కనబరిచి మెదక్ మాస్టర్స్ మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం చూపింది. ఈ కార్యక్రమంలో టీసీఏ వరంగల్ జిల్లా సెక్రటరీ తాళ్లపల్లి జైపాల్, జాయింట్ సెక్రటరీ సమీ, ఖమ్మం జిల్లా సెక్రటరీ వీరేష్, మహబూబాబాద్ జిల్లా సెక్రటరీ జాకీర్ హుస్సేన్, సిద్దిపేట జిల్లా సెక్రటరీ హరిచంద్ర ప్రసాద్, క్రికెట్ కోచ్‌లు ప్రవీణ్ కుమార్, రతన్, సతీష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఒకేరోజు... రెండు కుటుంబాలకు అండ!

**నూతన గృహం, కొత్తగా పుట్టిన బిడ్డ సందర్భంగా బాలకిషోర్ రెడ్డి సహాయం**

**గీసుగొండ, ఏప్రిల్ 20 । అక్షర సవాల్:** గీసుగొండ పరిసర ప్రాంతాల్లో ప్రముఖ నాయకుడు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి మరోసారి సేవా కార్యక్రమాలతో ముందుకొచ్చారు. ఒకేరోజు రెండు కుటుంబాల ఆనంద క్షణాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రత్యేకత చాటుకున్నారు. ఆరెపల్లి గ్రామానికి చెందిన కే.పీ. రాజు కుటుంబం నూతన గృహం నిర్మించుకున్న సందర్భంగా వారిని అభినందిస్తూ 55 ఇంచుల ఎల్ఈడి టెలివిజన్‌ను శుభాకాంక్షల కానుకగా అందజేశారు. ఈ బహుమతిని గీసుగొండ



సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, జిల్లా నాయకుడు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా అందించారు. అలాగే హార్జ్య తండాకు చెందిన బోడ హరి -- మౌనిక దంపతులకు కొత్తగా పుట్టిన బిడ్డ సందర్భంగా పరామర్శించి శుభాకాంక్షలు తెలుపుతూ రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మదాసి రాంబాబు, బొడిగె శోభన్, కమలాకర్, శ్యామ్, ఇంద్రారెడ్డి, రమేష్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఒకేరోజు రెండు కుటుంబాలకు అండగా నిలిచిన ఈ కార్యక్రమాలు స్థానికంగా ప్రశంసలు పొందుతున్నాయి.

# మహిళా శక్తికి కొత్త నిలయం...

**కన్నరావుపేటలో సంఘ భవనానికి శుభారంభం!**



**నల్లబెల్లి, ఏప్రిల్ 20 । అక్షర సవాల్:** మహిళా సాధికారతకు మరో బలమైన అడుగు పడింది. నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామంలో మహిళా సంఘ నూతన భవన నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ---ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు తోడ్పాటు అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటేశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా సాగుతుండగా, రైతుల మక్కల కొనుగోలు కూడా సజావుగా జరుగుతోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు మునీందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేముల సంపత్ రెడ్డి, బత్తిని మహేష్, సర్పంచ్ మూర్తి, నాయకులు మనోహర్, పోగుల కుమారస్వామి, అఖిల్, సురేష్, సహదేవ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. మహిళా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గోర్ సేనా చిన్న గూడూరు మండల అధ్యక్షులుగా బానోత్ రెడ్యా నాయక్ నియామకం



**చిన్న గూడూరు, అక్షర సవాల్ :** హైదరాబాద్‌లోని బండ్లగూడలో నేడు రాష్ట్రీయ గోర్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ధనావత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన రాష్ట్రీయ గోర్ సేన జిల్లా, మండల స్థాయి బాధ్యత స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ గోర్ సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేగావత్ బాలాసాహెబ్ రాథోడ్ హాజరయ్యారు. మానుకోట జిల్లా అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్ చేతుల మీదుగా బానోత్ రెడ్యా నాయక్‌ను చిన్న గూడూరు మండల అధ్యక్షులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ చందు నాయక్, మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రవిసింగ్ నాయక్ పాల్గొన్నారు. ఆయా మండల, జిల్లా అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ బాలాసాహెబ్ రాథోడ్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్న గోర్ బంజారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నేటి ఈ ఆధునిక కాలంలో గోర్ బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించాలని, జాతీయ స్థాయిలో గోర్ బోలి భాషను ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చడానికి, గోర్ బంజారా జాతి ఐక్యతకు రాష్ట్రీయ గోర్ సేన నాయకులు ముందు వరుసలో ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు.

# అక్షరాల్లో అద్భుత విజయం...

**డీపీఎస్--పల్లవి విద్యార్థుల ఘన కీర్తి**

**సీబీఎస్ఈ టెన్త్‌లో 100 శాతం ఉత్తీర్ణత..**

**వందలాది టాపర్లతో నూతన రికార్డు**

**ప్రతిభకు పురస్కారాలు... విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన సత్కార వేడుక**




**హైదరాబాద్, ఏప్రిల్ 20 అక్షర సవాల్ :**నగరంలో విద్యా ప్రమాణాలకు మార్గదర్శకంగా నిలుస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్ ), పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మరోసారి అద్భుత ఫలితాలతో తమ ప్రతిభను చాటాయి. ఇటీవల విడుదలైన సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో ఈ విద్యాసంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాధించి అఖండ విజయాన్ని నమోదు చేశాయి. ఈ సందర్భంగా బాగ్ లింగంపల్లిలోని టీజీఎస్ఆర్టీసీ కళ్యాణ మండపం ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం కన్నుల పండువగా జరిగింది. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

**విజయ గణాంకాలతో సరికొత్త మైలురాయి**

95శాతం పైగా మార్కులతో వందలాది విద్యార్థులు మెరిసి ప్రతిభ సాధించారు. 237 మంది విద్యార్థులు 95 శాతం పైగా మార్కులు సాధించారు. 716 మంది విద్యార్థులు 90శాతం పైగా సాధించారు. 1582 మంది విద్యార్థులు 80 శాతం పైగా, 98శాతం మంది విద్యార్థులు 60శాతం పైగా మార్కులు సాధించి సరికొత్త మైలురాయి నిలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల సమర్థ బోధన, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ అద్భుత విజయాన్ని సాధించాయని యాజమాన్యం పేర్కొంది.

**'మార్కులతో పాటు విలువలు కూడా ముఖ్యం"**
**-మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ..**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ జె.డి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా సమాజం పట్ల బాధ్యత గల పౌరులుగా ఎదగాలని సూచించారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

**ఇది సమిష్టి కృషి ఫలితం**
**-చైర్మన్ మల్క కొమరయ్య..**

ఎమ్మెల్సీ, డీపీఎస్ అండ్ పల్లవి గ్రూప్ చైర్మన్ మల్క కొమరయ్య మాట్లాడుతూ,"వంద శాతం ఉత్తీర్ణతతో పాటు భారీ స్థాయిలో టాపర్లు రావడం గర్వకారణం. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషి ఫలితమే ఈ విజయం" అన్నారు.

**క్వాలిటీ ఎడ్యుకేషన్ ఫలితం**
**-సీఈఓ యశస్వి..**

సీఈఓ మల్క యశస్వి మాట్లాడుతూ,"మా విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య కారణంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయి. విద్యార్థుల భవిష్యత్తుకు ఎల్లప్పుడూ మేము అండగా ఉంటాం" అన్నారు.

**విజయం వినయాన్ని నేర్పాలి**
**డైరెక్టర్ సుశీల్..**

డైరెక్టర్ ఏ. సుశీల్ మాట్లాడుతూ, విజయాలు మనకు వినయాన్ని నేర్పాలి. విద్యను సమాజ ప్రయోజనానికి వినియోగించాలి అని విద్యార్థులకు సూచించారు.

**విజయాలకు సత్కారాలు...**వివిధ బ్రాంచ్‌ల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. విద్యార్థుల ఆనందం, తల్లిదండ్రుల గర్వం ఈ విజయానికి ప్రతిబింబంగా నిలిచాయి.

# ఎంజీఎంలో ఉద్యోగాల కోత 'షాక్'

**ఒక్కసారిగా 12 మంది ఔట్... 12 కుటుంబాలు ఆందోళనలోకి!**

**భగ్గుమన్న ఐఎన్టీయూసీ**

**వెంటనే రీ-జాయిన్ చేయాలని డిమాండ్, సూపరింటెండెంట్ హామీ**




**వరంగల్, ఏప్రిల్ 20 అక్షర సవాల్:** ఎంజీఎం ఆస్పత్రిలో తీసుకున్న ఒక్క నిర్ణయం 12 కుటుంబాల జీవితాలను ఒక్కసారిగా సంక్షోభంలోకి నెట్టింది. ల్యాబ్, బ్లడ్ బ్యాంక్ విభాగాల్లో పనిచేస్తున్న 12 మంది టెక్నీషియన్లను అకస్మాత్తుగా తొలగించడంతో ఆస్పత్రిలోనే కాదు, ఉద్యోగ వర్గాల్లో కూడా తీవ్ర కలకలం చెలరేగింది. ఉద్యోగాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాల్లో ఆర్థిక ఆందోళన మొదలైంది. పిల్లల చదువులు, రోజువారీ ఖర్చులు ఎలా అన్న ప్రశ్నలతో బాధితులు కుదేలవుతున్నారు. ఇదే సమయంలో కార్మిక సంఘాలు గట్టిగా స్పందించాయి. ఆదివారం ఐఎన్టీయూసీ-3194 రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్ చంద్రారెడ్డిని కలిశారు. తొలగించిన టెక్నీషియన్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఆస్పత్రిలో కీలక సేవలైన ల్యాబ్, బ్లడ్ బ్యాంక్ విభాగాల్లో సిబ్బందిని తొలగించడం సరైన నిర్ణయం కాదని నేతలు స్పష్టం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్ చంద్రారెడ్డి, "సమస్యను పూర్తిగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఈ భరోసాతో బాధితుల్లో తాత్కాలిక ఊరట కనిపించినప్పటికీ, పునర్నియామకంపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిపాక కార్తీక్ సాగర్, నాయకులు బిక్షపతి, విజేందర్, గౌతమ్, రవి, నవీన్, సూర్య, రమేష్, దావూద్, సరిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రూ.3.26 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**15, 16 డివిజన్లలో సీసీ రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపన -ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం**





**గ్రేటర్ వరంగల్, ఏప్రిల్ 20 అక్షర సవాల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15, 16 డివిజన్లలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, గ్రేటర్ మేయర్ గుండు సుధారాణితో కలిసి దాదాపు రూ. 3.26 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ధర్మారంలో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై విమర్శలు చేసిన ఆయన, అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల భారంలోకి నెట్టారని ఆరోపించారు. అనంతరం నూతన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారులకు శాలువాలతో సన్మానించి, వారి కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.

# రేషన్ కోసం ఇక దూర ప్రయాణం అవసరం లేదు

**రాంపూర్‌లోనే నూతన రేషన్ షాప్ ప్రారంభం**

**ఏడేళ్ల నిరీక్షణకు ముగింపు**



**గీసుకొండ, ఏప్రిల్ 20 అక్షర సవాల్:** ఏడేళ్లుగా ఎదురుచూస్తున్న రాంపూర్ గ్రామస్తుల సమస్యకు చివరికి పరిష్కారం లభించింది. గ్రామంలోనే రేషన్ షాప్ సోమవారం అధికారికంగా ప్రారంభమైంది. దీంతో ప్రజలు ఇకపై నిత్యావసర సరుకుల కోసం నాలుగు కిలోమీటర్ల దూరంలోని గీసుకొండకు వెళ్లాల్సిన అవసరం తప్పింది. 2018లో రాంపూర్ స్వతంత్ర గ్రామపంచాయతీగా ఏర్పడినప్పటికీ, ఇప్పటివరకు రేషన్ షాప్ మంజూరు కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు రేషన్ సరుకుల కోసం దూర ప్రయాణం చేయాల్సి రావడం, ఆటో ఖర్చులు భరించాల్సి రావడం వంటి సమస్యలు నెలకొన్నాయి. సర్పంచ్ రడం భరత్ చొరవతో గ్రామంలో రేషన్ షాప్ మంజూరు కావడం సాధ్యమైంది. గ్రామస్థుల సమస్యను గుర్తించి ఆయన సంబంధిత అధికారులతో పలుమార్లు చర్చించి, నిరంతర ప్రయత్నాలతో షాప్‌ను సాధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రడం భరత్ మాట్లాడుతూ, ప్రజల సమస్యను పరిష్కరించడం తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. గ్రామం ఏర్పడి ఏడేళ్లు గడిచినా రేషన్ కోసం ఇతర గ్రామానికి వెళ్లాల్సిన పరిస్థితి బాధాకరమని, ఇకపై ప్రతి కుటుంబానికి తమ ఊరిలోనే సరుకులు అందుతాయని పేర్కొన్నారు. గ్రామంలోనే రేషన్ షాప్ ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టాన్ని అర్థం చేసుకుని పరిష్కారం చూపిన సర్పంచ్‌కు గ్రామ పెద్దలు, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# డిగ్రీ వరకు ఉచిత విద్యే మార్గం!

**"పేద విద్యార్థుల భవిష్యత్తుకు ఉచిత నిర్బంధ విద్య తప్పనిసరి" :మడే బిక్షపతి**




**హనుమకొండ, ఏప్రిల్ 20 అక్షర సవాల్:**గ్రాడ్యుయేషన్ వరకు ఉచిత నిర్బంధ విద్య అమలు చేయాలని ఎస్సీ--ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ గట్టిగా డిమాండ్ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు హైస్కూల్‌కే పరిమితమవుతున్న దుస్థితిని తొలగించాలంటే మండల స్థాయిలోనే ఇంటర్మీడియట్, డిగ్రీ, వృత్తి విద్యా కోర్సులు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. హనుమకొండలో సోమవారం దుప్పటి సుందర్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానం చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి పెట్టి నూతన విద్యా విధానంపై కసరత్తు చేయడాన్ని అభినందించారు. తెలంగాణ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ కమిటీ నివేదికను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల జరిగిన కుల గణన సర్వేలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులలో చాలా మంది హైస్కూల్ వరకే చదువుతున్న వాస్తవం బయటపడిందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాలికలను ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు పంపడంపై తల్లిదండ్రుల్లో సంకోచం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రాల్లోనే బాలబాలికలకు వేర్వేరు ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయడం, డిగ్రీ స్థాయిలో వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టి కోర్సు పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు కల్పించేలా సిలబస్ రూపొందించాల్సిన అత్యవసరతను ఆయన వివరించారు. చదువుకుంటే ఉద్యోగం వస్తుందనే నమ్మకాన్ని తల్లిదండ్రుల్లో పెంచే విధంగా విద్యా విధానం ఉండాలని సూచించారు. "ప్రభుత్వం చిత్తశుద్ధితో డిగ్రీ వరకు ఉచిత నిర్బంధ విద్య అమలు చేస్తేనే పేద విద్యార్థుల జీవితాల్లో నిజమైన మార్పు సాధ్యమవుతుంది" అని మడే బిక్షపతి స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ గోర్ సేన జిల్లా అధ్యక్షుల బాధ్యత స్వీకారోత్సవం...

**గోర్ సేనా మానుకోట అధ్యక్షులు గా సురేష్ నాయక్**



**మానుకోట, అక్షర సవాల్ :** హైదరాబాద్‌లోని బండ్లగూడలో నేడు రాష్ట్రీయ గోర్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ధనావత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన రాష్ట్రీయ గోర్ సేన జిల్లా, మండల స్థాయి బాధ్యత స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ గోర్ సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేగావత్ బాలాసాహెబ్ రాథోడ్ చేతుల మీదుగా నూతన నియామకాలు జరిగాయి. గూడూరు మండలం అప్పరాజుపల్లి ఆక్యతండకు చెందిన బానోత్ సురేష్ నాయక్ మానుకోట జిల్లా అధ్యక్షులుగా నియామకం అయ్యారు. మానుకోట మండలం చిన్న కిష్టాపురం గ్రామానికి చెందిన బానోత్ చందు నాయక్ మానుకోట జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం అయ్యారు. గూడూరు మండలం గుండెంగా గ్రామానికి చెందిన భూక్యా రవిసింగ్ నాయక్ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు.

**ఆయా మండల, జిల్లా అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు**

ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ బాలాసాహెబ్ రాథోడ్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్న గోర్ బంజారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నేటి ఈ ఆధునిక కాలంలో గోర్ బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించాలని, జాతీయ స్థాయిలో గోర్ బోలి భాషను ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చడానికి, గోర్ బంజారా జాతి ఐక్యతకు రాష్ట్రీయ గోర్ సేన నాయకులు ముందు వరుసలో ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగానికి పూర్తి వ్యతిరేకం

- మొదటి పేజీ తరువాయి

భాగంగానే క్రైస్తవంలోకి వెళ్లిన దళితులు కులం కోణంలోనే అవమానాలకు దూషణలకు అకృత్యాలకు అత్యాచారాలకు బలి అవుతున్నారని అన్నారు. కావున ఏ మతంలోకి వెళ్లిన దళితుల మీద సామాజిక వివక్షత మారడం లేదని అన్నారు. కాబట్టి 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, సిక్కు దళితులకు, బౌద్ధ దళితులకు ఎస్సీ హోదా ఇచ్చినట్లుగానే దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రైస్తవ మతంలోకి వెళ్లిన బ్రాహ్మణ రెడ్డి, కమ్మ, వైశ్య ఇతర అగ్రకులాల సామాజిక హోదా మారనప్పుడు కేవలం దళితుల హోదా మాత్రమే ఎందుకు మారుతుందని ప్రశ్నించారు. అలాగే క్రైస్తవంలోకి వెళ్లిన అగ్రకులాలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పొందుతున్నప్పుడు, క్రైస్తవంలోకి వెళ్లిన బీసీలు ఎస్టీలు వారి రిజర్వేషన్ వాళ్ళు పొందుతున్నప్పుడు క్రైస్తవంలోకి వెళ్లిన దళితులు మాత్రమే రిజర్వేషన్ పొందడానికి ఎందుకు అనర్హులవుతారో సమాధానం కావాలని డిమాండ్ చేశారు. ఎవరి మీద లేని ఆంక్షలు కేవలం దళితుల మీదనే ఎందుకు పెడుతున్నారో ఈ వివక్షతను సమాజమంతా అర్థం చేసుకోవాలని అన్నారు. దళిత క్రైస్తవులు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీనే బలంగా నమ్మారని ,అలాంటి కాంగ్రెస్సే దళిత క్రైస్తవులకు నమ్మకద్రోహం చేసిందని అన్నారు. 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రావడానికి క దళిత క్రైస్తవులు ఎస్సీ హోదా కోల్పోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీని అన్నారు. దళిత క్రైస్తవులను నమ్మించి వారి ఓట్లు వేయించుకొని వారిని దారుణంగా మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని అన్నారు. 1947 నుండి 1977 వరకు మూడు దశాబ్దాలు ఏకచత్రాధిపత్యంతో అధికారంలో ఉన్న కాంగ్రెస్ దళిత క్రైస్తవులకు న్యాయం చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ఉద్దేశ పూర్వకంగానే రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయలేదని విమర్శించారు. సిక్కు దళితులకు, బౌద్ధ దళితులకు మినహాయింపులు ఇచ్చి న్యాయం చేసినట్టుగానే దళిత క్రైస్తవులకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ పూర్తి వివక్షతను పాటించిందన్నారు. కాంగ్రెస్ చేసిన మోసాలను ఇకనైనా దళిత క్రైస్తవ సమాజం అర్థం చేసుకోవాలని అన్నారు. తాను ఏ పార్టీ వాడిని కానని, తన ఒంటి మీద కండువా ఎప్పటికీ మారదని ప్రజల కోసం నిరంతరం పని చేస్తానని అన్నారు. సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదు అని తీర్పు చెబితే అన్ని రాజకీయ పార్టీలు మౌనం వహించాయని అన్నారు. దేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఎవరు నోరు విప్పలేదని అన్నారు. అట్లాంటి సమయంలో ఆందోళనలో, నిరాశ , నిస్పృహలో ఉన్న దళిత క్రైస్తవులకు మనోధైర్యం అందించి అండగా నిలబడాలనే ఎమ్మార్పీఎస్ ముందుకు వచ్చిందని అన్నారు.దళితులు ఏ మతంలోకి మారిన వారు దళితులుగానే ఉంటారని, కనుక అన్ని మతాల్లో ఉన్న దళితులకు గౌరవం, గుర్తింపు హక్కులు దక్కాలన్నదే తమ విధానమని అన్నారు. దళిత క్రైస్తవులు రాజ్యాంగ హక్కులు పొందడానికి పోరాటమే మార్గంగా ఎంచుకోవాలని అన్నారు. గతంలో సిక్కులు పోరాటం చేసి సాధించుకున్నట్లుగానే బౌద్ధులు పోరాటం చేసే సాధించుకున్నట్లుగానే దళిత క్రైస్తవులు కూడా పోరాటం చేసి ఎస్సి హోదాను సాధించుకోవాలని అన్నారు. ఈ పోరాటం జటిలమైనది అయినప్పటికీ ఆత్మస్థైర్యంతో పోరాడుదాం అని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో లక్ష్యం వైపు ప్రయాణం చేద్దామని అన్నారు. న్యాయం ధర్మం దళిత క్రైస్తవుల పక్షాన ఉంది. ఇక శక్తివంతమైన ఉద్యమాన్ని నడిపి మరింత ప్రజా మద్దతును సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేద్దామని అందుకు దళిత క్రైస్తవులు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, దేశంలో దళిత పాస్టర్ల మీద జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవుల మీద దాడులు చేస్తే ఇక సహించేది ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ...పాస్టర్ డాక్టర్ సంఘాల పాల్సన్ రాజు గారు , జాన్ బోస్కో గారు , పాస్టర్ అశోక్ పాల్ , పాస్టర్ దామెర ఐజక్ , పాస్టర్ కురియన్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ గారు మరియు అత్యధికంగా పాస్టర్లు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల సభకు హరీష్ దూరం



**కరీంనగర్, ఏప్రిల్ 20:**బీఆర్ఎస్ కీలక నేతల్లో ఒకరైన ట్రబుల్ షూటర్ మాజీ మంత్రి హరీష్ రావు జగిత్యాల బహిరంగ సభకు అందుబాటులో ఉండటం లేదు. ఆయనతో పాటు బి. వినోద్ కుమార్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఢిల్లీకి వెళ్లారు. నేటి సాయంత్రం ఢిల్లీలో సీనియర్ లాయర్లతో సమావేశమై కొన్ని కీలక అంశాలపై చర్చించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలపై విచారణకు ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టులో ఇదివరకే పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఏప్రిల్ 8న వెల్లడించాల్సిన తీర్పును హైకోర్టు ఏప్రిల్ 22కు వాయిదా వేసింది. తీర్పు కనుక తమకు వ్యతిరేకంగా ఏం చేయాలి, న్యాయపరంగా ఎలా ముందుకు వెళ్లాలి, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంపై ఢిల్లీలో సీనియర్ లాయర్లతో చర్చించడానికి హరీష్ రావు ఢిల్లీకి వెళ్లడంతో ఆయన లేకుండా కేసీఆర్, కేటీఆర్ జగిత్యాల సభను నడిపించనున్నారు. ఏడాది తరువాత కేసీఆర్ హాజరై ప్రసంగించనున్న సభకు హరీష్ రావు అందుబాటులో లేకపోవడంపై పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు చర్చించుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలును కేసీఆర్ అస్త్రంగా మార్చుకోనున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన బహిరంగ సభలకు దూరంగా ఉంటూ, కొత్త ప్రభుత్వానికి తగిన సమయం ఇచ్చారు. అయితే, ఇప్పుడు దాదాపు రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలన ముగియడంతో, రైతులు, ఇతర వర్గాల ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను ఈ సభ ద్వారా ఎండగట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది. గత ఏడాది వరంగల్ ప్లీనరీ తర్వాత కేసీఆర్ పాల్గొంటున్న భారీ సభ ఇదే కావడంతో, ఆయన దిశానిర్దేశం కోసం పార్టీ శ్రేణులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. జగిత్యాల గడ్డపై కేసీఆర్ నిర్వహించిన సభలన్నీ విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయి. 2001లో పార్టీ ఆవిర్భావం తర్వాత ఇక్కడ జరిగిన తొలి సభతోనే బీఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. అలాగే, 2003లో ధర్మపురిలో కేసీఆర్ చేసిన సింహగర్జనతో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం దిగివచ్చి గోదావరి పుష్కరాలకు నిధులు కేటాయించాల్సి వచ్చింది. ఇలా జగిత్యాల వేదికగా జరిగిన ప్రతి పోరాటం తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపిరిని పోసింది.ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఈ సభ ద్వారా కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. 2004లో ఎంపీగా కేసీఆర్, ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డి పొత్తులో గెలిచిన నేపథ్యం కూడా ఈ జిల్లాకు ఉంది. ఇప్పుడు అదే జిల్లా నుంచి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారు. జగిత్యాల మినీ స్టేడియంలో జరిగే ఈ సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి భారీగా జనం తరలివచ్చేలా ఇన్‌చార్జులను నియమించి జన సమీకరణ

# ఈ ఎదవలు కేసీఆర్ చావాలంటే ఛస్తాడా..

- మొదటి పేజీ తరువాయి



బందోబస్తు చేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని మిషన్ కాకతీయ చేపట్టామని పేర్కొన్నారు. రైతులు కూడా ఒక ఉద్యమంలా ఇందులో పాల్గొన్నారు. అక్కడి నుంచి మొదలుపెడితే పదేళ్లలో ఎన్నో చేశామని తెలిపారు. వట్టి మాటలు, గప్పాలు కొట్టుడు కాకుండా ఎన్నో చేశామని తెలిపారు. ఈ ఐదేళ్లలో మిషన్ భగీరథ కంప్లీట్ చేసి, ప్రతి ఇంటికి నల్లా పెట్టి మంచి నీళ్లు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో నిలబడం, ఓట్లు అడగమని శాసనసభలో నిలబడి చెప్పిన ముఖ్యమంత్రి ఉన్నారా అని అడిగారు. నేను చెప్పి.. ఐదేళ్లలో మిషన్ భగీరథ నీళ్లు తెచ్చి మారుమూల పల్లెల్లకు కూడా నీళు ఇచ్చామని చెప్పారు. ఐదేళ్లు మిషన్ భగీరథ నీళ్లు పుష్కలంగా వచ్చాయని తెలిపారు. మరి ఇప్పుడు ఏం రోగం పుట్టిందని ప్రశ్నించారు. నీళ్లు రావాలంటే.. లాగులు పలిగేదాకా సంపాలని సూచించారు. మంచి మాటకు కాకపోతే అంతే చేయాలన్నారు.తెలంగాణ సమాచారం పొద్దున లేస్తే కేసీఆర్ సావాలని అంటాడని తెలిపారు. ' నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావ.. నా కొడకా ఏం అనుకుంటున్నావో' అని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఒక కథ చెప్పారు. 'ఇళ్లలో ఉట్టి మీద ఎండిపోయిన చేపలు, రొయ్యలు దాచిపెడతారు. ఆ ఉట్టి పిల్లికి అందదు. అందుకే పిల్లి శాపం పెడతది. తాడు తెగాలి. ఉట్టి పడాలి అని శాపం పెడతది. పిల్లి శాపానికి ఉట్టి పడతదా.. ప్రజల దీవెన, ప్రజల ఆశీర్వాదం ఉండగా.. ఈ ఎదవలు కేసీఆర్ చావాలంటే కేసీఆర్ చస్తాడా ' అని ప్రశ్నించారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు 75 ఏండ్లు వచ్చాయని తెలిపారని కేసీఆర్ అన్నారు. తనకు కూడా 72 ఏళ్లు వచ్చాయి. అని తెలిపారు. ఇక్కడ దరిద్రం పోయేదాకా, టాప్ టు బాటమ్ అన్ని వర్గాల వారు.. ఇది మా తెలంగాణ, మేం గర్వంగా బతుకుతాం.. మేం సంతోషంగా బతుకుతామని అన్ని వర్గాల ప్రజలు తలెత్తుకుని చెప్పేదాకా మనం సేవ చేయాల్సిందేనని అన్నారు. చివరి శ్వాస దాకా తెలంగాణకు సేవ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. 75 ఏళ్లు వచ్చాయంటే నడవడదని జీవన్ రెడ్డిని ఉద్దేశించి కేసీఆర్ అన్నారు. మీకు ఇప్పుడు 50 ఏళ్లే.. ఇప్పుడు మీ వయసు 25 ఏళ్లు తగ్గిపోయిందని అన్నారు. యువకునిలా, అంతటి ఉత్సాహంతో ముందుకు దూసుకుపోదామని సూచించారు.

# తెలంగాణ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు...

- మొదటి పేజీ తరువాయి

ప్రకారం.. పోలింగ్ కేంద్రాలకు అనుసంధానిస్తారు. ఈ ఎన్నికలు కేవలం స్థానిక ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియ మాత్రమే కాదు, రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు ఇదొక అగ్నిపరీక్ష. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, తన సంక్షేమ పథకాలు, పాలనపై ప్రజల తీర్పును ఈ ఎన్నికల ద్వారా నిరూపించుకోవాలని చూస్తోంది. స్థానిక సంస్థలపై పట్టు సాధిస్తేనే క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ బలోపేతం అవుతుందని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కొంత డీలా పడ్డ బీఆర్ఎస్, తన కంచుకోటలైన గ్రామీణ ప్రాంతాల్లో తిరిగి పట్టు సాధించేందుకు ఈ ఎన్నికలను ఒక అవకాశంగా మలుచుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు తీర్పు తర్వాత ఏర్పడిన పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునే వ్యూహంలో ఉంది. పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా, గ్రామీణ తెలంగాణలో కూడా పాగా వేయాలని చూస్తున్న బీజేపీకి ఈ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు అత్యంత కీలకం. 2019 మే నెలలో జరిగిన ఎన్నికల తర్వాత ఐదేళ్ల పదవీకాలం ముగిసినా, రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో పిటిషన్లు దాఖలు కావడంతో గతేడాది సెప్టెంబరులో జరగాల్సిన ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా హైకోర్టు అనుమతితో, మే నెలలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. దీంతో వేసవి ఎండలతో పాటు తెలంగాణ పల్లెల్లో రాజకీయ సెగలు మొదలయ్యాయి. బ్యాలెట్ బాక్సుల సిద్ధం చేయడం నుండి పార్టీల వ్యూహాల వరకు అంతా "మే" సమరానికి సిద్ధమవుతోంది. క్షేత్రస్థాయిలో ఏ పార్టీ జెండా ఎగురుతుందో చూడాలి!

మారిన స్థానిక లెక్కలు

గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడం వల్ల ఈసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల సంఖ్యలో మార్పులు చోటు చేసుకున్నాయి.

మొత్తం జడ్పీటీసీలు: 566 (4 స్థానాలు తగ్గాయి)

మొత్తం ఎంపీటీసీలు: 5,773 (44 స్థానాలు తగ్గాయి)

మొత్తం జిల్లా పరిషత్‌లు: 31 (మేడ్చల్–మల్కాజిగిరిని అర్బన్ జిల్లాగా మార్చడంతో జాబితా నుండి తొలగించారు).ఎంపీటీసీ, జడ్పీటీసీలకు చివరిసారిగా 2019 మే 6, 10, 14వ తేదీల్లో ఎన్నికలు జరిగాయి. జూన్‌లో ఎంపీపీ, జడ్పీ ఛైర్‌పర్సన్లను ఎన్నుకున్నారు. కిందటి ఏడాది జూన్‌తో పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తున్న విషయం తెలిసిందే.ఇప్పటికే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నిక ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. ఇందుకోసం గత సెప్టెంబర్ 29న నోటిఫికేషన్ ఇచ్చారు. కానీ బీసీ రిజర్వేషన్ల విషయంపై ఎలక్షన్లు ఆగిపోయాయి. గత సెప్టెంబర్‌లోనే ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటికీ, బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ కారణంగా అక్టోబర్‌లో హైకోర్టు స్టే ఇచ్చింది. అయితే ఇప్పుడు రిజర్వేషన్ల విధానంపై స్పష్టత రావడంతో కోర్టు అనుమతితో మే నెలలో ఎన్నికలు జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ స్థానాల వారీగా జాబితాను సిద్ధం చేసి ఎన్నికల సంఘానికి అందజేసింది.

# టార్గెట్ సౌత్... కమలం వ్యూహాత్మకం...

- మొదటి పేజీ తరువాయి

మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో అధికారంలోకి రావడమే కాదు.. మెజారిటీ ఎంపీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా ఆలోచన చేస్తోంది. అందుకు ఏ చిన్న అవకాశాన్ని జారవిడిచుకునే పరిస్థితిలో లేదు భారతీయ జనతా పార్టీ.తమిళనాడులో సైతం బలమైన సీట్లపై గురి పెట్టింది. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 27 సీట్లలో మాత్రమే పొత్తులో భాగంగా పోటీ చేస్తుంది. గత సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో 12 శాతం ఓట్లను కైవసం చేసుకుంది బిజెపి. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి ద్వారా ముందుకు వెళ్తోంది. పెరిగే సీట్లు, ఓట్లను దృష్టిలో పెట్టుకొని ఒక ప్రణాళిక రచించనుంది 2029 సార్వత్రిక ఎన్నికలకు. తద్వారా బలమైన అభ్యర్థులను రంగంలోకి దించి వీలైనంతవరకు ఎంపీ సీట్లను పెంచుకోవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ.కర్ణాటకలో ఈసారి స్వీప్ చేయాలని భావిస్తోంది భారతీయ జనతా పార్టీ. దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి నేరుగా అధికారంలోకి వచ్చింది ఆ రాష్ట్రంలోనే. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బిజెపి సత్తా చాటింది. అయితే 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఏకపక్షంగా విజయం సాధించేందుకు గట్టిగానే పావులు కదుపుతోంది బిజెపి.కేరళలో సైతం వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి బలమైన రాజకీయ పక్షంగా నిలవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను దించింది. సీట్ల కంటే ఓట్ల శాతాన్ని పెంచుకోవాలని చూస్తోంది. ఇప్పటికే ఆ రాష్ట్ర రాజధాని కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటింది బిజెపి. అలా వచ్చే ఎన్నికల నాటికి కేరళలో బలమైన నియోజకవర్గాలను టార్గెట్ చేసి అవకాశం ఉంది. ఒకవైపు లెఫ్ట్ కూటమి.. మరోవైపు కాంగ్రెస్ కూటమి కొట్లాటలో తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తోంది బిజెపిఏపీలో అయితే మూడు పార్టీల తో ఉమ్మడి ప్రభుత్వం నడుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో 25 పార్లమెంట్ స్థానాలకు 21 సీట్లను కూటమి కైవసం చేసుకుంది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం 25 కు 25 పార్లమెంట్ సీట్లే టార్గెట్ గా పావులు కదుపుతోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏపీ నుంచి పది పార్లమెంటు సీట్లను పొత్తులో భాగంగా కోరుకుంటుంది బిజెపి. తద్వారా దక్షిణాది రాష్ట్రాల నుంచి దాదాపు 100కు పైగా పార్లమెంట్ సీట్లను కైవసం చేసుకుంటే.. ఉత్తరాది నుంచి మరో 250 స్థానాలను సాధిస్తే సునాయాసంగా కేంద్రంలో అధికారంలోకి రావచ్చని అంచనా ఉంది. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో పట్టు బిగించడం ద్వారా అనుకున్నది సాధించాలని చూస్తోంది. మరి అందులో ఎంత సక్సెస్ అవుతుందో చూడాలి.

# 25నే ముహూర్తం...

- మొదటి పేజీ తరువాయి




జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటూ దక్కలేదు. ఈ మధ్యలో జరిగిన ఉప ఎన్నికల్లోనూ షాక్ తగిలింది. స్థానిక ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రావడం లేదు,దాంతో ఎందుచ్చిన బీఆర్ఎస్ అని గులాబీ నేతలు అంతా అంటున్నారు. ఆ మాట కేటీఆర్ నోట కూడా ఈ మధ్యనే వచ్చింది. దాంతో పార్టీకి పేరు మార్పు అనివార్యంగా ఉంది. ఇక బీఆర్ఎస్ పార్టీ పాతికేళ్ళ ఆవిర్భావ ఉత్సవాలు గత ఏడాది ఘనంగా నిర్వహించారు. ఇక ఈ ఏడాది కూడా అదే ఊపులో నిర్వహించబోతున్నారు. బీఆర్ఎస్ టీఆర్ఎస్ గా మారుతోందని సంకేతాలు ఇచ్చే సూచనలు ఉన్నాయని అంటున్నారు. ఆ తరువాత ఈ నెల 25న జరిగే బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల సభలో అయితే పేరు మార్పుతో తీర్మానం చేస్తారని అంటున్నారు. ఏ రాజకీయ పార్టీ పేరు అయినా మూడేళ్ళ వరకూ కేంద్ర ఎన్నికల సంఘం వద్ద ఫ్రీజ్ చేయబడుతుంది. ఆ తరువాత వేరే వారికి దానికి ఇచ్చేస్తారు. ఇపుడు ఈ పేరు కోసం కేసీఆర్ కుమార్తె కవిత ప్రయత్నం చేస్తోంది అని ప్రచారం సాగుతున్న వేళ బీఆర్ఎస్ తొందర పడుతోంది తమ అస్థిత్వం అయిన టీఆర్ఎస్ పేరుని దక్కించుకునేందుకు ఆ పార్టీ నేతలు గట్టి ప్రయత్నమే చేస్తున్నారు దాని కోసం పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించి అక్కడ ఆమోదంతో పాటు తీర్మానం చేసి కేంద్ర ఎన్నికల సంఘానికి పంపిస్తారు అని అంటున్నారు. ఆ ప్రక్రియ పూర్తి అయితే సాధ్యమైనంత తొందరలోనే టీఆర్ఎస్ పేరు గులాబీ పార్టీకి దక్కుతుందని అంటున్నారు. మొత్తానికి గతంలో జరిగిన తప్పులను పొరపాట్లను సరిదిద్దుకుంటూ బీఆర్ఎస్ నేతలు అడుగులు వేస్తున్నారు. మరి ముందున్నవి గులాబీ రోజులేనా అంటే కాలమే జవాబు చెప్పాల్సి ఉంది.

# ఎంఎంటీఎస్ లలో మహిళలకు ఫ్రీ...

- మొదటి పేజీ తరువాయి

జూన్ 2 నుంచి ఈ పథకాన్ని ఏడాది పాటు ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రతిష్టాత్మక పథకానికి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, సీఎస్ రామకృష్ణారావు సహా కొందరు ప్రభుత్వ ఉన్నతాధికారులు దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో ఇప్పటికే చర్చలు జరిపారు. ప్రస్తుతం ఎంఎంటీఎస్ రైళ్ల ద్వారా లభిస్తున్న సుమారు రూ. 10 కోట్ల వార్షిక ఆదాయాన్ని, ప్రయాణికుల సంఖ్యతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేసింది. గతంలో రోజుకు 1.20 లక్షల మంది ప్రయాణించినా, ప్రస్తుతం సరైన సమయపాలన, ఫ్రీక్వెన్సీ లేకపోవడంతో ఆ సంఖ్య కేవలం 40 వేల లోపునకు పడిపోయింది. ఈ ఆదరణను తిరిగి పెంచేందుకు, ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు, వ్యక్తిగత వాహనాల కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం పకడ్బందీ వ్యూహాన్ని రచించింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా, పురపాలక అభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ దక్షిణ మధ్య రైల్వే శాఖకు రాసిన లేఖలో పలు కీలక సూచనలు చేశారు. రద్దీ సమయాల్లో రైళ్ల సంఖ్యను పెంచడం, రైల్వే స్టేషన్లలో కనీస సౌకర్యాలను మెరుగుపరచడం వంటి అంశాలను ప్రస్తావించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంఎంటీఎస్ సర్వీసులపై ఇటీవల సమీక్షించారని రైల్వే జీఎంకు రాసిన లేఖలో తెలిపారు. రద్దీ వేళల్లో ఎంఎంటీఎస్ రైలు సర్వీసులు పెంచాలని, స్టేషన్లలో సౌకర్యాలు మెరుగు పరచాలని కోరారు. అంతేకాకుండా, ప్రయాణికులకు 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ'ని అందించడానికి రైల్వే స్టేషన్ల నుండి ఇంటికి చేరుకునేలా ఆర్టీసీ షటిల్ బస్సులను నడిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకోసం స్టేషన్ ప్రాంగణాల్లో అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరారు. దక్షిణ మధ్య రైల్వే ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ, ముసాయిదా ఎంవోయూ పంపాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రైల్వేశాఖకు ఇవ్వాల్సిన రూ. 491.45 కోట్లు చెల్లించాలని సైతం కోరింది. రైల్వే బోర్డు నిబంధనల ప్రకారం అనుమతులు లభించిన వెంటనే, రైళ్ల సమయాలు, నిర్వహణపై స్పష్టత రానుంది. ఎంఎంటీఎస్ రెండో దశకు సంబంధించిన నిధుల చెల్లింపు అంశం కూడా ఈ చర్చల్లో ప్రముఖంగా నిలిచింది. ఈ పథకం విజయవంతమైతే హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థలో సరికొత్త అధ్యాయం మొదలవుతుంది.


# చిప్స్ నుంచి షిప్స్ వరకు..

- మొదటి పేజీ తరువాయి

పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు ఈ సమావేశంలో పలు కీలక ఒప్పందాలు (వీశీఖం) కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

# అన్ని ఫ్రీ... కానీ చదువు ఎక్కడ ?

## ఇంజనీరింగ్ కాలేజీలో షాకింగ్ వాస్తవాలు



**భద్రాద్రి బ్యూరో:** భద్రాద్రి జిల్లా పరిసర ప్రాంతంలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీపై సంచలన ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి. "అన్ని ఫ్రీ" అంటూ విద్యార్థులను ఆకర్షిస్తున్న ఈ కాలేజీలో నాణ్యమైన బోధన, కనీస సదుపాయాలు లేవని విద్యార్థులు, స్థానికులు చెబుతున్నారు. కాలేజీలో సుమారు 60 శాతం ఫ్యాకల్టీ "వేలిముద్ర ఫ్యాకల్టీ"గా మాత్రమే ఉన్నారని, వాస్తవానికి వారు తరగతులకు హాజరుకాకుండా కేవలం పేరుకు మాత్రమే చూపిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇంకా ఆర్థిక అక్రమాల ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. కాలేజీ నిర్వాహకులు కొంతమందిని ఫ్యాకల్టీగా చూపించి, వారికి నెలకు 30--40 వేల జీతం అకౌంట్లలో జమ చేస్తున్నట్లు రికార్డులు సృష్టిస్తారు. అనంతరం ఆ డబ్బును తిరిగి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ "ఫ్యాకల్టీ"లు కాలేజీకి రావాల్సిన అవసరం లేకుండా, వారి ఇళ్ల దగ్గరే హాజరు నమోదు చేసే విధానం అమలు చేస్తున్నారని తెలుస్తోంది. అంతేకాదు, బయోమెట్రిక్ మెషీన్‌ను కాలేజీ నిర్వాహకులే ఇంటింటికీ తీసుకెళ్లి వేలిముద్రలు తీసుకుంటూ అటెండెన్స్ నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. దీనికోసం ఒక్కొక్కరికి 4,500 నుంచి 5,000 వరకు చెల్లిస్తున్నట్లు సమాచారం. అధికారుల తనిఖీలు ఉంటే మాత్రం అందరినీ కాలేజీకి పిలిపించి పరిస్థితిని సర్దిచెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. విద్యా ప్రమాణాలు కూడా తీవ్రంగా పడిపోయినట్లు తెలుస్తోంది. ల్యాబ్‌లలో అవసరమైన పరికరాలు లేవని, ఉన్న కంప్యూటర్లు కూడా పని చేయవని విద్యార్థులు వాపోతున్నారు. కాలేజీలో ఎక్కువమంది ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థులే కావడంతో, ఫీజుల భారం లేకపోవడం వల్ల చదువుపై ఆసక్తి తగ్గిందని, హాజరు విషయంలో కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఇక మౌలిక సదుపాయాల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలేజీలోని టాయిలెట్ల దుస్థితిపై ఫిర్యాదు చేసిన ఓ విద్యార్థిని లక్ష్యంగా చేసుకుని కొంతమంది ఉపాధ్యాయులు వేధింపులకు గురి చేసిన ఘటన కూడా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన కాలేజీలో ఉన్న వాస్తవ పరిస్థితులను బట్టబయలు చేస్తోందని విద్యార్థులు అంటున్నారు. బయటకు మాత్రం "గ్రేడ్లు, ఫలితాలు" పేరుతో గొప్పగా ప్రచారం చేసుకుంటున్నా, లోపల చదువు, క్రమశిక్షణ పూర్తిగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్ధిని ఆపే నాథుడే ఉండరు

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్:** లిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్ధిని ఆపే నాథుడే ఉండర ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ అతి త్వరలో గల్లీగల్లీలో గుంతలు పడ్డ రోడ్ల స్థానంలో నూతన రోడ్ల పనులు ప్రారంభిస్తాం. కరీంనగర్ చెరువులను మినీ పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం మురుగు నీరు చెరువుల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటాం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి.మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి కరీంనగర్ చెరువుల సుందరీకరణ పనులకు శంకుస్థాపన. మూడు చెరువుల పునరుజ్జీవానికి రూ.5.82 కోట్లు విడుదల.పనులు పూర్తయితే అందంగా మారనున్న చెరువులు రాజకీయాలు, పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ లో అభివృద్ధిని అడ్డుకునే నాథుడే ఉండబోరని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మెయిన్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. ఇకపై గల్లీ గల్లీలో గుంతలు పడ్డ రోడ్లపై దృష్టి సారించామన్నారు. అతి త్వరలోనే గల్లీల్లో నూతన రోడ్లను నిర్మిస్తామని వెల్లడించారు. కరీంనగర్ లోని కొత్తపల్లి, తీగలగుట్టపల్లి, రేకుర్తి చెరువులను అమ్రుత్ నిధులతో పునరుద్దరించి మినీ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్ జయశ్రీ, పలువురు బీజేపీ కార్పొరేటర్లతో కలిసి తీగలగుట్టపల్లి, కొత్తపల్లి చెరువుల పునరుద్దరణ పనులకు కేంద్ర మంత్రి బండి సజయ్ శంకుస్థాపన చేశారు. ఆయా చెరువుల చుట్టూ అధికారులు, మేయర్, డిప్యూటీ మేయర్లతో కలిసి కలియ తిరిగారు. అమ్రుత్ 2 కింద విడుదలైన కేంద్ర నిధులతో చేపట్టబోయే పనులపై ఆరా తీశారు.అభివ్రుద్దిలో కరీంనగర్ దూసుకుపోతోంది. కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే మెయిన్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. ప్రస్తుతకార్పొరేషన్ పాలకవర్గమంతా రాజకీయాలకు అతీతంగా గల్లీలో ఉన్న రోడ్లను నిర్మించాలని నిర్ణయించింది. రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లంతా పని చేస్తుండటం సంతోషంగా ఉంది. ఇదే విధంగా పార్టీలకు, రాజకీయాలు అతీతంగా కలిసి కట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివ్రుద్దిని ఆపే నాథుడే ఉండరు. కేంద్రం నుండి నిధులు తీసుకొస్తాం. రాష్ట్రం నుండి నిధులు రాబడతాం. తిరుగులేని అభివ్రుద్ధి సాధిస్తాం. అభివ్రుద్దిలో కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

# సొంత ఇంటికి దూరంగా 38 శాతం

## ఒకే గదిలో 24 శాతం మంది

**హైదరాబాద్, ఏప్రిల్ 20:**ఇటీవలి ఒక సర్వే ప్రకారం తెలంగాణలోని సుమారు 38.4 శాతం కుటుంబాలకు సొంత ఇల్లు లేదు. ప్రాథమిక సౌకర్యాల లభ్యత విషయంలో షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), వెనుకబడిన తరగతులు (బీసీలు) గణనీయంగా వెనుకబడి ఉన్నాయి.ఇతర కులాలు (ఓసీలు), దీజ-జ వర్గాల వారు తక్కువ సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ, ఈ వర్గాలకు చెందిన వారిలో ఎక్కువ శాతం మంది అద్దె ఇళ్లలోనే నివసిస్తున్నారు. సొంత ఇళ్లు లేని వర్గాలలో ముస్లింలు 60 శాతం, ఓసీలు 50 శాతం వాటాను కలిగి ఉన్నారు. దీనికి భిన్నంగా ఎస్టీలు (72 శాతం), దీజ-ఱ వర్గాల వారు (70.3 శాతం) అధిక శాతం మంది సొంత ఇళ్లలోనే నివసిస్తున్నారు. సుమారు 24 శాతం కుటుంబాలు కేవలం ఒకే గది ఉన్న ఇళ్లలో నివసిస్తున్నాయి. వీరిలో 30.6 శాతం ఎస్సీ కుటుంబాలు, 34 శాతం ఎస్టీ కుటుంబాలు ఉన్నాయి.ఇక సుమారు 23.3 శాతం కుటుంబాలకు తాగునీటి కనెక్షన్లు లేవు. వీరిలో 5.8 శాతం మందికి నీటి సదుపాయమే పూర్తిగా అందుబాటులో లేదు. ఈ వాటాలో 11.1 శాతం ఎస్టీలు, 8.2 శాతం ఎస్సీలు, 4.8 శాతం బీసీలు, 3.9 శాతం ఓసీలు ఉన్నారు.నీటి సమస్యలు ఎదుర్కొంటున్న కుటుంబాలలో సుమారు 32 శాతం మంది ఎస్టీ వర్గాలకు చెందినవారే. దాదాపు 9.4 శాతం కుటుంబాలు తాగునీటి కోసం ప్రభుత్వ కుళాయిలపై ఆధారపడుతున్నాయి. ఈ విభాగంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాల వాటా 12 శాతంగా ఉంది.సుమారు 13.4 శాతం కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు లేవు. ఎస్టీలలో (32 శాతం), ఎస్సీలలో (18.4 శాతం) ఈ నిష్పత్తి ఎక్కువగా ఉండగా, ఇతర వర్గాలలో ఇది తక్కువగా ఉంది. సుమారు 8 శాతం కుటుంబాలకు ఎల్పీజీ (వంట గ్యాస్) సదుపాయం అందుబాటులో లేదు. వీరిలో 15.7 శాతం ఎస్టీలు, 9.7 శాతం ఎస్సీలు, 6.8 శాతం బీసీలు, 5.7 శాతం ఓసీలు ఉన్నారు.దాదాపు 5.4 శాతం కుటుంబాలు వంట కోసం ఇప్పటికీ కట్టెలపైనే ఆధారపడుతున్నాయి. ఎస్టీలలో ఈ వాటా 13.2 శాతంగా, ఎస్సీలలో 6.9 శాతంగా, బీసీలలో 4.5 శాతం, ఓసీలలో 2.5 శాతంగా నమోదైంది.

# రోజుకు 11 వేల ట్యాంకర్లు....

**హైదరాబాద్, ఏప్రిల్ 20:**హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై ఒ సీవరేజ్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి బోర్డ్ వేసవి కార్యాచరణ ప్రణాళికను సమీక్షించారు. నగరవ్యాప్తంగా సమర్థవంతమైన సరఫరా నిర్వహణను నిర్ధారిస్తూ, నీటి కొరత, లో ప్రెజర్ సంబంధించిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.సీనియర్ అధికారులతో జరిపిన సమీక్షలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ, గత సంవత్సరాల మాదిరిగానే, వేసవి కాలానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చాలా ముందుగానే పూర్తి చేశామని తెలిపారు. గత నాలుగేళ్ల విశ్లేషణ ప్రకారం ట్యాంకర్ల డిమాండ్ గణనీయంగా పెరిగిందని, జనవరి 2021లో సుమారు 52,000గా ఉన్న డిమాండ్ 2026 నాటికి దాదాపు 1.08 లక్షలకు చేరిందని, ముఖ్యంగా మార్చి నెలలో ఈ డిమాండ్ మూడు రెట్లు పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ పెరుగుదల ఉన్నప్పటికీ, గత ఏడాదితో పోలిస్తే మొత్తం పరిస్థితి అదుపులోనే ఉంది. నగరంలో దాదాపు 80 శాతం ప్రాంతానికి ట్యాంకర్ల అవసరం లేకుండా పైపుల ద్వారా నీటి సరఫరా క్రమం తప్పకుండా అందుతుండగా, సుమారు 20 శాతం ప్రాంతాలలో అధిక డిమాండ్ కనిపిస్తోంది. భూగర్భ జలమట్టాలు పడిపోవడం, ఎత్తైన భవనాలు వేగంగా పెరగడం వల్ల ఎస్ఆర్ నగర్, జూబ్లీ హిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి వంటి ప్రాంతాల్లోని నివాసితులు ట్యాంకర్లపై



ఎక్కువగా ఆధారపడుతున్నారు.ప్రస్తుతం, ప్రతిరోజూ సుమారు 11,000 ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి, ఇందులో 80--90% డిమాండ్ కొన్ని ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై ఉంది. మొత్తం 14 లక్షల నీటి కనెక్షన్లలో, దాదాపు 48,000 మంది వినియోగదారులు ట్యాంకర్ సేవలపై ఆధారపడి ఉన్నారు. ఈ చిన్న వర్గమే అసమానంగా అధిక సంఖ్యలో బుకింగ్‌లను కలిగి ఉంది. హైదరాబాద్‌కు రోజువారీ నీటి సరఫరా 560--570 మీఁణ వద్ద స్థిరంగా ఉంది. సరఫరా కొరత కంటే ఎక్కువగా భూగర్భ జలాలు తగ్గిపోవడమే ప్రధాన ఆందోళన అని శ్రీ రెడ్డి అన్నారు. దీనిని పరిష్కరించడానికి, ట్రాన్స్‌మిషన్ లైన్లను నిశితంగా పర్యవేక్షిస్తూనే, డిమాండ్‌ను బట్టి మూడు షిఫ్టులలో 90 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసి నడుపుతున్నారు.నీటి వృథా ఉదంతాలను నివేదించేలా పౌరులను ప్రోత్సహించడానికి, అధికంగా నీటిని తోడటం, వాహనాలు కడగడం, త్రాగునీటి దుర్వినియోగం వంటి దుర్వినియోగాన్ని అరికట్టడానికి 'పానీ యాప్'ను విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. ఈ అమలుకు సహకరించడంలో వాలంటీర్లను కూడా భాగస్వాములను చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.భూగర్భ జలాలు పెంచడానికి వర్షపు నీటి నిల్వ గుంతల నిర్మాణం ప్రాముఖ్యతను అధికారులు నొక్కి చెబుతున్నారు, ట్యాంకర్లపై ఆధారపడిన ప్రాంతాలలో వీటిని తప్పనిసరి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గృహాలలో ఇప్పటికే వేలాది ఇలాంటి నిర్మాణాలు పూర్తయ్యాయి, మరియు బహిరంగ ప్రదేశాలలో వర్షపు నీటి సేకరణను విస్తరించడానికి ప్రణాళికలు జరుగుతున్నాయి.రాబోయే 45 రోజులు కీలకమైనవని అభివర్ణిస్తూ, లీకులను సరిచేయడం, షవర్ వాడకాన్ని తగ్గించడం, అనవసర వినియోగాన్ని నివారించడం వంటి సాధారణ చర్యలను పాటించడం ద్వారా కనీసం 20 శాతం నీటిని పొదుపు చేయాలని అశోక్ రెడ్డి పౌరులను కోరారు. నగరానికి గోదావరి నది నీటిని తీసుకువచ్చే పనులు వేగంగా పురోగమిస్తున్నాయని, వచ్చే ఏడాది నాటికి సరఫరాను పెంచే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

# 60 శాతం సబ్సిడీతో సోలార్ ప్లాంట్

**నిజామాబాద్, ఏప్రిల్ 20:**రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయి. వీటిల్లో ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకం ఒకటి. దీని కింద 60 శాతం సబ్సిడీతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చు. 25 ఏళ్ల పాటు ఆదాయం సమకూర్చుకునేందుకు పీఎం కుసుమ్ పథకం అర్హతలు, అప్లికేషన్ ప్రాసెస్ ఇలా ఉంది. రైతులు, రైతు సంఘాలు, మహిళా సంఘాలు తమ బంజరు భూములు లేదా సాగుకు పనికిరాని భూముల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చు. పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 60 శాతం సబ్సిడీని అందిస్తాయి. మిగిలిన మొత్తంలో 30 శాతం బ్యాంకుల నుంచి రుణంగా పొందవచ్చు. రైతులు 10 శాతం వాటా పెట్టుబడిగా పెట్టాలి.ఒక మెగావాట్ కెపాసిటీ సోలార్ ప్లాంట్ నుంచి రోజుకు 4,500 యూనిట్ల కరెంట్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్ ను డిస్కమ్ లు యూనిట్‌కు రూ. 3.13 చొప్పున కొనుగోలు చేస్తాయి. అంటే రోజుకు రూ.14 వేల వరకు ఆదాయం సమకూరుతుంది. ఈ విధంగా 25 ఏళ్ల పాటు విద్యుత్ కొనుగోలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రిమెంట్ చేసుకుంటాయి.



**పీఎం కుసుమ్ పథకం అర్హులు**

రైతులు, రైతు సహకార సంఘాలు, డ్వాక్రా సంఘాలు, సహకార సంఘాలు, నీటి వినియోగదారుల సంఘాలు, గ్రామ పంచాయతీ ఈ పథకానికి అర్హులు.

**కేటగిరీ a :** బీడు భూముల్లో చిన్న సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం (రైతులు/సహకార సంఘాలు)

**కేటగిరీ B:** సోలార్ పంప్ సెట్లు ఏర్పాటుకు (కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 60% రాయితీ)

**కేటగిరీ C:** రైతులు అదనపు విద్యుత్‌ను డిస్కామ్‌లకు తిరిగి అమ్ముకోవచ్చు. గ్రిడ్‌కు అనుసంధానించిన వ్యవసాయ పంపులను సౌరశక్తితో నడిచేలా చేయడం.

**దరఖాస్తు విధానం**

పీఎం కుసుమ్ స్కీమ్ కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**Step**1: పీఎం కుసుమ్ వెబ్ సైట్ **https://pmkusum.mnre.gov.in/** లో లోన్ అప్లికేషన్ ఫామ్ ఆప్షన్ పై క్లిక్ చేయండి.

**Step**2: స్క్రీన్‌పై కనిపించే రిజిస్ట్రేషన్ ఫామ్ లో లబ్దిదారులు అవసరమైన వివరాలను నమోదు చేయాలి.

**Step**3: డిక్లరేషన్ బాక్స్‌ను టిక్ చేసి, చివరిగా సబ్మిట్ పై క్లిక్ చేయండి.

**Step**4: సోలార్ అగ్రికల్చరల్ పంప్‌సెట్ సబ్సిడీ స్కీమ్ లేదా సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు కోసం లాగిన్ పై క్లిక్ చేయండి.

**Step**5: ఆన్‌లైన్ అప్లికేషన్ లో సమాచారంతో పాటు అవసరమైన డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయాలి.

పీఎం కుసుమ్ కు అవసరమయ్యే డాక్యుమెంట్స్

ఆధార్ కార్డ్,ల్యాండ్ డాక్యుమెంట్,బ్యాంక్ పాస్‌బుక్,డిక్లరేషన్ ఫామ్,,మొబైల్ నంబర్,పాస్‌పోర్ట్ సైజు ఫొటో

# మాదిగ, లంబాడా, ముదిరాజ్, యాదవ కులాల్లో పేదరికం

## తేల్చి చెప్పిన సామాజిక సర్వే...



**ఖమ్మం, ఏప్రిల్ 20:**తెలంగాణ సమాజంలో లోతుగా పాతుకుపోయిన సామాజిక, ఆర్థిక అసమానతలను సీపెక్ తాజా సర్వే నివేదిక మరోసారి కళ్లకు కట్టింది. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నామని భావిస్తున్న తరుణంలో నిర్దిష్ట కులాలు, వర్గాలు ఇంకా పేదరికం, నిరక్షరాస్యత, అస్థిరమైన ఉపాధి కోరల్లోనే చిక్కుకుని ఉన్నాయని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సామాజిక న్యాయం, సమాన వృద్ధి అనే లక్ష్యాలకు ఈ అసమానతలు పెను సవాలుగా మారాయి.సర్వే వెల్లడించిన అత్యంత దిగ్భ్రాంతికరమైన విషయం ఏమిటంటే.. రాష్ట్రంలో వార్షికాదాయం రూ. లక్ష లోపు ఉన్న నిరుపేదల సంఖ్య సుమారు 1.10 కోట్లు. ఇందులో దాదాపు 40 శాతం మంది కేవలం నాలుగు కులాలకు చెందినవారే కావడం గమనార్హం. మాదిగ, లంబాడా, ముదిరాజ్, యాదవ కులాల్లో పేదరికం తీవ్రస్థాయిలో ఉంది. తరతరాలుగా వస్తున్న సామాజిక వివక్షతో పాటు.. సరైన భూవసతి లేకపోవడం.. సంప్రదాయ వృత్తులు లాభసాటిగా లేకపోవడం వీరిని పేదరికంలోకి నెట్టివేస్తున్నాయి. ఆర్థిక వనరుల లభ్యత తక్కువగా ఉండటం వల్ల ఈ కులాల్లోని యువత కొత్త వ్యాపారాలు లేదా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయలేకపోతున్నారు. విద్యా రంగంలో ఉన్న అసమానతలు భవిష్యత్తు తరాల అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఉన్నత విద్యకు సంబంధించి సర్వే ఆసక్తికరమైన, ఆందోళనకరమైన విషయాలను బయటపెట్టింది. కొన్ని అభివృద్ధి చెందిన కులాల్లో ఉన్నత విద్యావంతుల శాతం 35.37% గా ఉంటే, వెనుకబడిన కొన్ని వర్గాల్లో ఇది 5% లోపే ఉండటం గమనార్హం. విద్య అనేది పేదరికం నుండి బయటపడటానికి ఉన్న ఏకైక మార్గం.. కానీ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఈ వర్గాలు ప్రాథమిక విద్యకే పరిమితమవుతున్నాయి. దీనివల్ల ఐటీ, సాఫ్ట్‌వేర్ మేనేజ్‌మెంట్ వంటి అధిక వేతనం వచ్చే రంగాల్లో ఈ కులాల ప్రాతినిధ్యం నామమాత్రంగానే మిగిలిపోతోం. ఉపాధి సంక్షోభం కుటుంబ పోషణ భారం చిన్నారి చేతులకు పని కల్పిస్తోంది. ముఖ్యంగా మాదిగ , ఎస్టీ వర్గాల్లో బాల కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉండటం సామాజిక వెనుకబాటుతనానికి పరాకాష్ట. అదేవిధంగా ఉపాధి విషయంలో వడ్డెర కులానికి చెందిన సుమారు 55 శాతం మంది దినసరి కూలీలుగానే జీవితాన్ని వెళ్లదీస్తున్నారు. వీరికి స్థిరమైన నెలవారీ ఆదాయం లేకపోవడం వల్ల అనారోగ్యం వంటి అత్యవసర సమయాల్లో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఈ వర్గాలకు చేరకపోవడం వల్ల వీరు కేవలం శ్రమశక్తిపైనే ఆధారపడాల్సి వస్తోంది.. సామాజిక న్యాయం ఎక్కడ? ఈ గణాంకాలను విశ్లేషించిన సామాజికవేత్తలు, ప్రభుత్వం తక్షణమే లక్ష్యిత విధానాలను అమలు చేయాలని సూచిస్తున్నారు. కేవలం సంక్షేమ పథకాలు నగదు బదిలీ మాత్రమే కాకుండా ఈ కులాల్లో విద్యా ప్రమాణాలను పెంచడం, వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడం.. పారిశ్రామికంగా ప్రోత్సహించడం వంటి సమగ్ర చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందనప్పుడు, అది కేవలం అంకెల్లో అభివృద్ధిగానే మిగిలిపోతుంది. ఈ సీపెక్ నివేదిక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక లాంటిది. ఇప్పటికైనా కులాల వారీగా ఉన్న ఈ భారీ అసమానతలను తొలగించకపోతే, భవిష్యత్తులో సామాజిక అశాంతికి దారితీసే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# గచ్చిబౌలిలో అగ్నిప్రమాదం..

## సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్‌తో 15 బైకులు దగ్ధం.!




**హైదరాబాద్:**హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న టిఎన్జీవో కాలనీలో సోమవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతోస్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించినప్పటికీ, ప్రాణనష్టం తప్పింది.ప్రాథమిక సమాచారం ప్రకారం, అపార్ట్‌మెంట్ సెల్లార్ లోని ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు మొదలయ్యాయి. సెల్లార్‌లో పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలకు ఈ మంటలు వేగంగా అంటుకున్నాయి. నిమిషాల వ్యవధిలోనే అపార్ట్మెంట్ అంతా దట్టమైన నల్లటి పొగ కమ్మేసింది. పొగ కారణంగా పై అంతస్తుల్లో ఉన్న నివాసితులు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఈ అగ్నిప్రమాద ఘటనలో సెల్లార్ లో పార్క్ చేసిన సుమారు 15 ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. పొగ పీల్చడం వల్ల అపార్ట్మెంట్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. సమాచారం అందిన వెంటనే గచ్చిబౌలి ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అపార్ట్మెంట్ లోపల చిక్కుకున్న వారిని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. నిచ్చెనల సాయంతో పై అంతస్తుల నుంచి బాధితులను సురక్షితంగా కిందకు దించారు. అగ్నిమాపక యంత్రాలతో నీటిని చల్లి మంటలు ఇతర ఇళ్లకు వ్యాపించకుండా అదుపు చేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అటు అపార్ట్‌మెంట్ వాసులు, ఇటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం పోలీసులు ఆస్తి నష్టంపై అంచనా వేస్తున్నారు.

# అక్రమ గ్యాస్ రిఫిల్లింగ్ యూనిట్ సీజ్

**హైదరాబాద్:**హైదరాబాద్ కమిషనరేట్ పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో విశ్వసనీయ సమాచార మేరకు పహాడి షరీఫ్ పోలీసులు వినాయక కిరాణా జనరల్ స్టోర్ లో అక్రమంగా డొమెస్టిక్ సిలిండర్ లో నుంచి చిన్న సిలిండర్లలో రీఫిల్ చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి షాప్ నిర్వాకుడు ఏపూరి రాజశేఖర్ 55 ను మరియు ఒక గ్యాస్ సిలిండర్, మూడు చిన్న సిలిండర్లు మరియు వేయింగ్ మిషన్ను సీజ్ చేసిన పోలీసులు, షాప్ యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# క్రేజీ కాంబోలో రాబోతున్న ‘ఉడ్తా తీర్’




బాలీవుడ్ వెండితెరపై ఓ సరికొత్త కలయిక ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. విలక్షణ నటుడు ఆయుష్మాన్ ఖురానా,యంగ్ సెన్సేషన్ సారా అలీఖాన్ జంటగా నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ ‘ఉడ్తా తీర్’. ఈ సినిమాకు సంబంధించిన విడుదల తేదీని మేకర్స్ తాజాగా అధికారికంగా ప్రకటించారు. సాధారణంగా గూఢచారి సినిమాలు అంటే యాక్షన్, సీరియస్ డ్రామాతో నిండి ఉంటాయి. కానీ, ‘ఉడ్తా తీర్’ ఆ గూఢచారి ప్రపంచాన్ని పూర్తిగా వినోదాత్మకంగా, తలకిందులు చేసేలా చూపిస్తూ ఒక స్పై యాక్షన్ కామెడీగా రాబోతోంది. ఆయుష్మాన్ ఖురానా తనదైన శైలిలో చేసే కామెడీ అడ్వెంచర్లు ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ కానున్నాయట. ప్రముఖ రచయిత ఆకాష్ ఎ కౌశిక్ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. విభిన్నమైన కథాంశంతో ఆయన ఈ కథను సిద్ధం చేశారని సమాచారం. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో స్టార్ ప్రొడ్యూసర్ కరణ్ జోహార్, అదర్ పూనావాలా, గునీత్ మోంగా కపూర్ వంటి హేమాహేమీలు ఈ ప్రాజెక్ట్ కోసం చేతులు కలిపారు. వినోదానికి ప్రాధాన్యతనిస్తూనే, ఒక సాహసోపేతమైన ప్రయాణంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ పనులను శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాను సెప్టెంబర్ 11, 2026న థియేటర్లలో విడుదల కాబోతున్నట్లు మూవీ మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఆయుష్మాన్ మార్క్ కామెడీకి సారా అలీఖాన్ గ్లామర్ తోడైతే బాక్సాఫీస్ వద్ద వినోదాల పంట పండటం ఖాయమని మేకర్స్ భావిస్తున్నారు.




# నటసింహంతో డింపుల్ సెల్ఫీ..

## సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఫొటోలు


నటసింహం నందమూరి బాలకృష్ణ, యువ నటి డింపుల్ హయాతి కలిసి చేసిన సందడి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గుంటూరులో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమం కోసం వీరిద్దరూ కలిసి ప్రయాణించడమే కాకుండా, అక్కడ దిగిన ఫొటోలు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గుంటూరులోని లక్ష్మీపురంలో ఒక ప్రముఖ జ్యువెలరీ షోరూమ్ ప్రారంభోత్సవానికి బాలకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయనతో పాటు డింపుల్ హయాతి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిద్దరూ హైదరాబాద్ నుంచి గుంటూరుకు ఒకే ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రయాణించారు. ఈ ప్రయాణ సమయంలో డింపుల్ హయాతి తన ఫోన్‌లో సెల్ఫీ తీయగా.. పక్కనే ఉన్న బాలయ్య చిన్న పిల్లాడిలా రకరకాల క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ అల్లరి చేశారు. సాధారణంగా గంభీరంగా కనిపించే బాలయ్య, ఇంత సరదాగా ఉండటాన్ని చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం బాలయ్య గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ‘బీదీఖ 111’ (వర్కింగ్ టైటిల్) చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో డింపుల్ హయాతి రెండో హీరోయిన్‌గా నటిస్తోందని ఇప్పటికే వార్తలు వస్తున్నాయి. తాజాగా వీరిద్దరూ కలిసి ఒకే ఈవెంట్‌లో కనిపించడంతో, ఈ రూమర్లు నిజమేనని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే, దీనిపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ‘లెనిన్’ పది రోజుల్లో మొత్తం క్లోజ్



అఖిల్ అక్కినేని ప్రస్తుతం ‘లెనిన్’ చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే ఇందులో హీరోయిన్‌గా కనిపించనుండగా, మురళీ కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. జూన్ 26న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ చాలా రోజుల క్రితమే ప్రకటించారు. ఇక తాజాగా ఈ మూవీ షూటింగ్‌కు సంబంధించిన ఒక అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, ఈ చిత్రానికి సంబంధించిన మరో పది రోజుల షూటింగ్ మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో మూడు రోజులు టాకీ పార్ట్ కోసం, మిగతా రోజుల్లో రెండు పాటలను చిత్రీకరించబోతున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుతం డబ్బింగ్ పనులు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ప్రణాళికలను బట్టి చూస్తే, ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనులు మే నెలలో పూర్తయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. దాంతో ఈ మూవీ బృందం ఈ చిత్రాన్ని చెప్పిన సమయానికి కచ్చితంగా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నాగార్జున అక్కినేని, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్ ఎస్ తమన్ సంగీతం అందిస్తున్నాడు.

# ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కి డబుల ట్రీట్.. ఆ రోజు కోసం ఎదురు చూపులు..




టాలీవుడ్ మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో తన ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ‘డ్రాగన్’ అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న తారక్, తన తదుపరి చిత్రాన్ని మాటల మాంత్రికుడు శ్రీనివాస్‌తో చేయనున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన అరవింద సమేత వీర రాఘవ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఆధ్యాత్మికత, కమర్షియల్ ఎలిమెంట్స్ మేళవింపుతో కూడిన విభిన్న కథాంశంతో తెరకెక్కనుంది. ముఖ్యంగా కుమారస్వామి నేపథ్యం ఉండబోతుందని, విజువల్ వండర్‌గా మలచడానికి త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర అంశం టైటిల్. సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, ఈ చిత్రానికి ‘గాడ్ ఆఫ్ వార్’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. టైటిల్‌ను బట్టి చూస్తే, ఈసారి ఎన్టీఆర్‌ను మరింత ఉగ్రరూపంలో, శక్తివంతమైన పాత్రలో చూపించే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ రెండు సినిమాలకు సంబంధించిన కీలక అప్‌డేట్స్ రావొచ్చని ఫిలింనగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఒకే రోజు త్రివిక్రమ్ ప్రాజెక్ట్ అధికారిక ప్రకటనతో పాటు, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోని ‘డ్రాగన్’ నుంచి కూడా అప్డేట్ వచ్చే అవకాశం ఉందట. ఈ డబుల్ అనౌన్స్‌మెంట్స్ ఎన్టీఆర్ అభిమానులకు నిజమైన పండుగలా మారనుండడం ఖాయం. ఒకవైపు భారీ యాక్షన్ డ్రామా, మరోవైపు ఆధ్యాత్మిక బ్యాక్‌డ్రాప్‌లో విజువల్ గ్రాండియర్ ఇలా రెండు విభిన్న జానర్లలో సినిమాలు చేయడం ద్వారా తారక్ తన గ్లోబల్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేస్తున్నాడు. మొత్తంగా ఎన్టీఆర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నాడని చెప్పాలి. వరుసగా భారీ ప్రాజెక్టులు, స్టార్ డైరెక్టర్లతో కాంబినేషన్లు, విభిన్న కథలు అన్నీ కలిసి టాలీవుడ్‌లో మరో సెన్సేషన్ సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ సినిమాలు ప్రేక్షకులను ఎలా అలరిస్తాయో చూడాలి.

# ఆ హీరోతో నటించానని ఊరంతా చెప్పాను..



తన అద్భుతమైన నటనతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్న సత్యదేవ్ తాజాగా ‘రావు బహదూర్’ చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల నిమిత్తం ఇటీవల మీడియాతో ఇంటరాక్ట్ అయిన ఆయన తన కెరీర్ ప్రారంభ దశలో జరిగిన ఓ ఆసక్తికర సంఘటనను గుర్తుచేసుకున్నారు. సత్యదేవ్ మాట్లాడుతూ? “నేను నటుడిగా కెరీర్ ప్రారంభించిన కొత్తలో మహేష్ బాబు హీరోగా నటించిన ఓ సినిమాలో చిన్న పాత్ర చేశాను. అది చిన్న పాత్ర అయినా కూడా మహేష్ బాబు గారి భుజం మీద చేయి వేసుకొని ఒక చిన్న డైలాగ్ కూడా చెప్పాను. అంత పెద్ద నటుడితో కలిసి నటించడం చాలా ఆనందంగా అనిపించింది. ఆ ఆనందాన్ని ఆపుకోలేక ఊరంతా తిరిగి మహేష్‌తో సినిమా చేశానని అందరికీ చెప్పుకున్నాను. ఇక సినిమా విడుదలైన తర్వాత థియేటర్‌కు వెళ్లి చూస్తే అందులో నా పాత్ర కనిపించలేదు. ఎడిటింగ్‌లో నా సన్నివేశాలను తీసేశారని తెలిసి కాస్త బాధపడ్డాను” అని సత్యదేవ్ వెల్లడించారు. ఇక ప్రస్తుతం సత్యదేవ్ నటిస్తున్న ‘రావు బహదూర్’ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. వెంకటేష్ మహా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఉఓః ఎంటర్‌టైన్‌మెంట్, ం+ూ మూవీస్, శ్రీచక్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మలయాళ చిత్రాలతో గుర్తింపు సంపాదించుకున్న దీపా థామస్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తోంది. ఈ మూవీ ద్వారా ఆమె తెలుగు తెరకు పరిచయం కానుంది.

# ‘తిమ్మరాజుపల్లి టీవీ’ విషయంలో కిరణ్ అబ్బవరం ఎందుకు ఆ తప్పు చేసాడు



అంతా కొత్తవాళ్లతో నటుడు కిరణ్ అబ్బవరం ‘తిమ్మరాజుపల్లి టీవీ’ అనే సినిమాను నిర్మించిన విషయం మనందరికీ తెలిసిందే. ఇందులో సాయి తేజ హీరోగా నటించగా, వేద జలంధర్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రం నుంచి మేకర్స్ విడుదల చేసిన ప్రచార చిత్రాలు అన్నీ అద్భుతంగా ఉండడంతో ప్రస్తుతం ఈ మూవీపై భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. గత కొంతకాలంగా ఏదైనా సినిమాపై మంచి అంచనాలు ఏర్పడితే, ఆ మూవీకి సంబంధించిన ప్రీమియర్ షోలను చిత్ర విడుదలకు ముందు రోజు పెద్ద ఎత్తున ప్రదర్శించడం ఆనవాయితీగా మారింది. దాంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనడంతో, ఈ మూవీకి సంబంధించిన ప్రీమియర్ షోలను కూడా ఈరోజు సాయంత్రం నుంచి పెద్ద ఎత్తున ప్రదర్శిస్తారని సినీ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. కానీ ఇప్పటివరకు అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకపోవడంతో, ఈ మూవీకి సంబంధించిన ప్రీమియర్ షోలు లేనట్టేనని స్పష్టమైంది. దీనిపై కొంతమంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కిరణ్ అబ్బవరం ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్లను అద్భుతమైన రీతిలో నిర్వహించి సినిమాను జనాల వరకు తీసుకువెళ్లాడు. ఒకవేళ నిజంగానే సినిమాలో మంచి కంటెంట్ ఉండి ఉంటే, ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్ షోలను ప్రదర్శించాల్సిందని, దాని ద్వారా మంచి టాక్ వస్తే అదిరిపోయే రేంజ్ ఓపెనింగ్స్ వచ్చేవని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా, రేపు ఈ చిత్రానికి గనుక మంచి టాక్ వస్తే, ఈ మూవీ భారీ కలెక్షన్లను అందుకునే అవకాశాలు చాలావరకు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# బిజినెస్

## విప్రో భారీ బైబ్యాక్ ధమాకా

ప్రముఖ ఐటి దిగ్గజం విప్రో తన వాటాదారులకు తీపి కబురు అందించింది. కంపెనీ చరిత్ర లోనే అత్యంత భారీ స్థాయిలో రూ.15,000 కోట్లతో షేర్ల బైబ్యాక్ (తిరిగి కొనుగోలు) చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఒక్కో షేరును రూ.250 చొప్పున కొనుగోలు చేయాలని కంపెనీ నిర్ణయించింది. గురువారం మార్కెట్ ముగిసే సమయానికి ఉన్న షేరు ధర రూ.210తో పోలిస్తే, ఇది దాదాపు 19 శాతం అధికం కావడం విశేషం. మొత్తం 60 కోట్ల షేర్లను టెండర్ రూట్ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించిన నివేదికలో విప్రో వెల్లడించింది. ఇది కంపెనీ మొత్తం పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్‌లో 5.7 శాతానికి సమానం. ఇందుకు సంబంధించిన రికార్డు తేదీని త్వరలోనే ప్రకటించనుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2025-26 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో విప్రో నికర లాభాలు 2 శాతం తగ్గి రూ.3,502 కోట్లుగా చోటు చేసుకున్నాయి. కంపెనీ ఆదాయం మాత్రం 8 శాతం పెరిగి రూ.24,236 కోట్లుగా నమోదయ్యింది. డిసెంబర్ త్రైమాసికంతో పోల్చినప్పుడు లాభంలో 12 శాతం పెరుగుదల కనిపించడం కొంత ఊరటనిచ్చే అంశం.

## అగాధంలోకి ఆభరణాల ఎగుమతులు



భారత రత్నాలు, ఆభరణాల రంగం ఊహించని సంక్షోభంలో చిక్కుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2025-26లో ఈ రంగం ఎగుమతులు ఐదేండ్ల కనిష్ట స్థాయికి పడిపోయాయని రత్నాలు, ఆభరణాల ఎగుమతి ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ) వెల్లడించింది. ముఖ్యంగా మన దేశానికి ప్రధాన కొనుగోలుదారు అయిన అమెరికా విధించిన భారీ సుంకాలు ఈ పతనానికి ప్రధాన కారణమయ్యాయని తెలిపింది. 2025-26లో మొత్తం ఎగుమతులు 27.72 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇంతక్రితం ఏడాదిలోని 28.7 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది 3.3 శాతం తగ్గుదల. కరోనా లాక్‌డౌన్‌ల సమయంలో వాణిజ్యం పూర్తిగా నిలిచిపోయిన 2020-21 కాలం తర్వాత ఎగుమతులు ఇంత కనిష్ట స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. అమెరికాకు జరిగే ఎగుమతులు దాదాపు సగానికి పడిపోవడమే. అమెరికా విధించిన కొత్త సుంకాలు, దిగుమతి పన్నుల కారణంగా భారతీయ ఆభరణాలకు గిరాకీ తగ్గింది. గ్లోబల్ మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు లక్షలాది మంది కళాకారులు, వ్యాపారులపై ఆధారపడి నడుస్తున్న ఈ పరిశ్రమ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

# ఇరాన్ యుద్ధంతో రెస్టారెంట్లకు రూ. 79,000 కోట్ల నష్టం



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా కమర్షియల్ ఎల్‌పీజీ సరఫరాలో అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే. దీనివల్ల దేశంలోని రెస్టారెంట్ రంగం తీవ్రమైన ఇంధన కొరతను ఎదుర్కొంటోంది. పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (పీహెచ్‌డీసీసీఐ) తాజా నివేదిక ప్రకారం, గ్యాస్ కొరత కారణంగా దేశంలోని రెస్టారెంట్ పరిశ్రమ నెలకు సుమారు రూ. 79,000 కోట్ల ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటోంది. రోజువారీ కార్యకలాపాలకు ఎల్‌పీజీపై అధికంగా ఆధారపడే ఈ రంగానికి ఇది పెద్ద దెబ్బ. పరిశ్రమ అంచనాల ప్రకారం, మనదేశంలో ఆహార సేవల మార్కెట్ వేగంగా పెరుగుతోంది. 2024లో ఈ రంగం విలువ రూ. 5.69 లక్షల కోట్లుగా ఉండగా, 2028 నాటికి రూ. 7.76 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. 2026 నాటికి ఇది సుమారు రూ. 6.46 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉంది. దీని ప్రకారం, ఈ రంగం రోజుకు సుమారు రూ. 17,700 కోట్ల వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ప్రస్తుత ఇంధన సమస్య కారణంగా రెస్టారెంట్ పరిశ్రమ 15-20 శాతం క్షీణించిందని నివేదిక చెబుతోంది. దీంతో రోజుకు రూ. 2,650 కోట్లకు పైగా నష్టపోతోంది. అంటే నెలకు రూ. 79 వేల కోట్లకు పైనే. ఇప్పటికే ఈ సంక్షోభ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. భారత రెస్టారెంట్ అసోసియేషన్ ప్రకారం, దాదాపు 10 శాతం రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడ్డాయి. మరో 60-70 శాతం సంస్థలు పరిమిత సామర్థ్యంతో మాత్రమే పనిచేస్తున్నాయి. అనేక రెస్టారెంట్లు ప్రస్తుతం ఇండక్షన్ స్టవ్, ప్రత్యామ్నాయ ఇంధనం, తగ్గించిన మెనూ, తక్కువ పని గంటలతో కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సాగర్ దర్యాణి పేర్కొన్నారు.

# టీసీఎస్ ఘటనతో అలర్ట్ అయిన ఐటీ కంపెనీలు




ఐటీ సేవల దిగ్గజం టీసీఎస్ నాసిక్ కార్యాలయంలో లైంగిక వేధింపుల ఆరోపణలు ఐటీ పరిశ్రమను కుదిపేస్తున్నాయి. ఈ ఘటన తర్వాత వేధింపులు, పని సంస్కృతిపై పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకుంటూ అనేక ఆరోపణలు చేస్తున్నారు. ఐటీ సేవల సంస్థ టెక్ మహీంద్రా, తమ కంపెనీ ఆఫీస్ ప్యాంట్రీని 'ఫుట్‌వేర్-ఫ్రీ జోన్'గా ప్రకటించిందని ఎక్స్‌లో ఓ పోస్ట్ వైరల్ అయింది. ఆ పోస్టులో కంపెనీ ఆఫీస్ ప్యాంట్రీని 'ఫుట్‌వేర్-ఫ్రీ జోన్'గా ప్రకటించడం మతపరమైన పక్షపాతానికి ఉదాహరణ అని ఆరోపించారు. అయితే, దీన్ని కంపెనీ ఖండించింది. ఆ ఫోటో తమ ఆఫీస్‌కి సంబంధించింది కాదని, సోషల్ మీడియాలో వచ్చిన సమాచారం అవాస్తవమని కంపెనీ స్పష్టం చేసింది. తమ సంస్థలో మతంతో పాటు ఎలాంటి వివక్షకు చోటు లేదని, ప్రతి ఉద్యోగిని గౌరవంగా, సమానంగా చూసే వాతావరణం ఉందని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. మరో సందర్భంలో ఇన్ఫోసిస్ కూడా వేధింపులు, వివక్ష పట్ల కంపెనీలో జీరో టోలరెన్స్ విధానాన్ని పాటిస్తున్నామని ప్రకటించింది. అయినప్పటికీ, కొన్ని సంస్థల్లో ఉద్యోగులు వేధింపుల గురించి ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఇలాంటి ఘటనలు పూర్తిగా తగ్గాలంటే ఫిర్యాదుల వ్యవస్థలను బలోపేతం చేయాలని హెచ్‌ఆర్ నిపుణులు సూచిస్తున్నారు. కంపెనీల్లో రూల్స్ ఉన్నా, ఉద్యోగులు ఫిర్యాదు చేయడానికి భయపడుతున్నారు. ప్రతీకార చర్యలు, న్యాయం జరగదేమోననే సందేహాలు వారిని వెంటాడుతున్నాయి. ఫిర్యాదులపై విచారణలో పారదర్శకత ఉండాలని, ఉద్యోగులు భయపడకుండా ముందుకు వచ్చేందుకు అనుకూల వాతావరణం కల్పించాలని పేర్కొంటున్నారు.

# పాండ్యాలో ఆ లక్షణాలు లేవు.. హిట్‌మ్యాన్‌కే మళ్లీ కెప్టెన్సీ ఇవ్వాలి..!




ప్రతి సీజన్‌లో పంజా విసిరే ముంబై ఇండియన్స్ గత రెండు సీజన్లుగా తేలిపోతోంది. పంతొమ్మిదో ఎడిషన్‌ను విజయంతో ఆరంభించినా వరసగా మూడు ఓటములతో ముంబై వెనకబడింది. సొంత మైదానమైన వాంఖడేలోనూ ముంబై పాచిక పారలేదు. లీగ్ దశలో తడబాటులో ప్లే ఆఫ్స్ అవకాశాలు సన్నగిల్లుతున్న వేళ కెప్టెన్సీ మార్పు అనివార్యమని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అంటున్నాడు. ఐదుసార్లు ఛాంపియన్ మళ్లీ మునపటి జోరందుకోవాలంటే రోహిత్ శర్మకు తిరిగి సారథ్యం అప్పగించాలని తివారీ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ హవానే వేరు. ఏకంగా ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచిన ముంబై ఈమధ్య కాలంలో తడబడుతోంది. టీ20 సారథిగా మెప్పించిన హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆ జట్టు పేలవమైన ఆటతో నిరాశపరుస్తోంది. పంతొమ్మిదో సీజన్‌లో ఈ మేటి జట్టు ఒకేఒక విజయంతో ప్లే ఆఫ్స్ రేసులో ఆమడ దూరంలో ఉంది. వాంఖడేలో పంజాబ్ కింగ్స్ చేతిలో 7 వికెట్ల తేడాతో హార్దిక్ పాండ్యా బృందం ఓటమిని అభిమానులే కాదు ఫ్రాంచైజీ జీర్ణించుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో కెప్టెన్సీ మార్పుతోనే ముంబై మళ్లీ విజయాల తోవ తొక్కుతుందని మనోజ్ తివారీ అంటున్నాడు. క్రిక్‌బజ్‌తో మాట్లాడిన తివారీ.. మళ్లీ రోహిత్‌ను కెప్టెన్ చేయాలని సూచించాడు. 'యాజమాన్యం ఎక్కడి నుంచి వస్తుంది? ప్రతి ఒక్కరు తమను తాము ఆత్మపరిశీలన చేసుకోవాలి. మీరు ఎలా ఆడుతున్నారు? అనేది గమనించాలి. ఈ ఒక్క ఏడాది మీరు బాగా ఆడడం లేదంటే ఈ తప్పు ఈసారి జరిగిందని కాదు. మీ మూలాలను కూడా తెలుసుకోవాల్సి ఉంటుంది. 2015 నుంచి 2023 వరకూ రోహిత్ సారథ్యంలో ముంబై ఐదుసార్లు ట్రోఫీని ఒడిసిపట్టింది. ఒక కెప్టెన్సీ విషయానికొస్తే.. శ్రేయస్ అయ్యర్ అద్భుతం. అదే ముంబై నాయకుడు మాత్రం వ్యూహాలు పన్నడంలో చాలా బలహీనంగా కనిపిస్తున్నాడు. ఈ సమస్యకు పరిష్కారం ఏంటంటే పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పించాలి. మళ్లీ రోహిత్‌కే ముంబై పగ్గాలు అప్పగించాలి. ముంబై యాజమాన్యం రోహిత్‌ను సారథిగా తప్పించి అతడికి అన్యాయం చేసింది' అని మనోజ్ తివారీ పేర్కొన్నాడు. అయితే.. 19వ సీజన్‌లో ముంబై వైఫల్యానికి బాధ్యత పాండ్యా ఒక్కడే కాదని జట్టు మొత్తం తీసుకుంటుందని హెడ్‌కోచ్ మహేల జయవర్ధనే అన్నాడు. దాంతో, పాండ్యాను ఇప్పటికిప్పుడు సారథిగా తప్పించడం లేదనే సంకేతాల్ని ఇచ్చాడు జయవర్ధనే.


## బాంబు పేల్చిన' పాక్ కెప్టెన్.. సంచలన నిర్ణయం!




భారత్ ఈ మెగా టోర్నీకి ఆతిథ్యం ఇవ్వగా.. తటస్థ వేదికైన శ్రీలంకలో పాక్ తమ మ్యాచ్‌లు ఆడిన సంగతి తెలిసిందే. భారత్, అమెరికా, నెదర్లాండ్స్, నమీబియాలతో కలిసి గ్రూప్-ఎ నుంచి పోటీపడిన పాక్.. టీమిండియా చేతిలో చిత్తుగా ఓడింది. అయితే, పసికూనలపై ప్రతాపం చూపి సూపర్-8 వరకు చేరుకోగలిగింది. కానీ ఈ దశను దాటలేక ఇంటిబాట పట్టింది. ఈ టోర్నీలో సల్మాన్ ఆఘా ఆరు ఇన్నింగ్స్ ఆడి కేవలం 60 పరుగులే చేశాడు. ప్రస్తుతం పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో కరాచీ కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆఘా వైఫల్యాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకు ఆరు మ్యాచ్‌లలో కలిపి ఆఘా కేవలం 84 పరుగులే చేశాడు. ఈ నేపథ్యంలో అతడు సంచలన నిర్ణయం తీసుకున్నాడు. పొట్టి ఫార్మాట్‌కు సుదీర్ఘ విరామం ఇవ్వనున్నట్లు తెలిపాడు. ఈ మేరకు.. "నా ఫామ్ గురించి చర్చ నడుస్తోంది. వరల్డ్‌కప్ టోర్నీలో నా ప్రదర్శన బాగాలేదు. పాకిస్తాన్ లీగ్‌లోనూ ఇదే కొనసాగుతోంది. ఇది ఆందోళన కలిగించే అంశం. ఇక వన్డే వరల్డ్‌కప్-2027 కూడా ఎంతో దూరంలో లేదు. ప్రస్తుతం నేను ఈ టోర్నీ మీదే దృష్టి సారించాలని భావిస్తున్నాను. ఈ ఏడాది డిసెంబరు దాకా టీ20 మ్యాచ్‌లు కూడా లేవు. అందుకే పీఎస్ఎల్ ముగిసిన తర్వాత వన్డే, టెస్టు ఫార్మాట్ల మీదే ఎక్కువగా దృష్టి సారిస్తాను. వన్డే ప్రపంచకప్ సన్నాహకాల కోసం టీ20లకు దూరంగా ఉండమన్నా ఉంటాను. నా దృష్టి ఇప్పుడు వన్డే, టెస్టుల మీదే ఉంది" అని సల్మాన్ ఆఘా చెప్పుకొచ్చాడు. కాగా టీ20 ప్రపంచకప్ వైఫల్యం తర్వాత పాకిస్తాన్ వన్డే సిరీస్ ఆడేందుకు బంగ్లాదేశ్‌కు వెళ్లింది.

# స్పోర్ట్స్

## వైభవ్ సేఫ్.. రోమి భిందర్‌కు బీసీసీఐ షాక్!




రాజస్తాన్ రాయల్స్ జట్టు మేనేజర్ రోమి భిందర్ డగౌట్‌లో ఫోన్ వాడడంపై బీసీసీఐ కఠిన చర్యలు తీసుకుంది. ఐపీఎల్ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను రోమి భిందర్‌కు రూ. లక్ష జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే అతడిపై నిషేధం కూడా పడుతుందని వార్తలు వచ్చినప్పటికీ బీసీసీఐ మాత్రం రోమి భిందర్‌కు జరిమానాతో సరిపెట్టింది. ఈ విషయాన్ని బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించాడు. ఐపీఎల్‌లో జట్టు మేనేజర్‌లు మొబైల్ ఫోన్‌లు ఉపయోగిం చడానికి అనుమతి ఉన్నప్పటికీ మ్యాచ్ జరిగే సమయంలో ఫోన్ వాడడం నిషేధమని ఆయన తెలిపారు. అయితే డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్నప్పుడు మాత్రం జట్టు మేనేజర్లు ఫోన్ వాడేందుకు అనుమతి ఉందన్నారు. ఈ విషయంలో రోమి భిందర్‌కు షోకాస్ నోటీసు కూడా జారీ చేశామని, కానీ నోటీసుపై అతడు ఇచ్చిన వివరణపై యాంటీ కరప్షన్ యూనిట్ అసంతృప్తి వ్యక్తం చేసిందని పేర్కొన్నారు. అయితే రోమి భిందర్‌కు మొదటి ఉల్లంఘన కాబట్టి, నిబంధనల ప్రకారం అతడికి రూ. లక్ష జరిమానాతో సరిపెడుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించినట్లు తెలిపారు. ఈ ఘటనను అందరూ గుణపాఠంగా తీసుకోవాలని, ఆట దెబ్బతినకుండా ప్రతీ ఒక్కరు నియమ నిబంధనలు పాటించాలని తాము విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 10న గౌహతి వేదికగా రాజస్తాన్ రాయల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడ్డాయి. రాజస్తాన్ ఇన్నింగ్స్ 11వ ఓవర్‌లో రోమి భిందర్ డగౌట్‌లో కూర్చొని మొబైల్ ఫోన్ వాడుతూ కెమెరాలకు చిక్కాడు. ఆ సమయంలో రాజస్తాన్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కూడా అతడి పక్కనే కూర్చొని ఫోన్ చూడడం వివాదానికి దారి తీసింది. అయితే ఈ చర్యతో వైభవ్ సూర్యవంశీకి సంబంధం లేకపోవడంతో, అతడిని కేవలం హెచ్చరికతోనే సరిపెట్టినట్లు బీసీసీఐ తెలిపింది.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI :**TEL TEL / 2023/ 84132